# క్రైమ్ కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 219 శనివారం 18- 04 - 2026 పేజిలు : 4 వెల. 2/-

Printed by Guntur, Prakasam, Krishna , Circulated From Guntur, Prakasam, Krishna , Kakinada, Anantapur, NTR, Ongole, Visakapatnam, Eluru, Telangana



రిపోర్టర్లు కావలెను

క్రైమ్ కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349



ముఖ్య ప్రకటనలు

మీ ఇంట వివాహాది శుభకార్యములు

మీ పెళ్లిరోజు, పుట్టినరోజు మరియు

మీ వ్యాపార ఇతర కార్యముల కొరకు మా పత్రికలో

అతి తక్కువ ధరలకు ప్రకటనలు వేయబడును.

ఇతర వివరముల కొరకు

క్రైం కౌంటర్ దినపత్రిక ఉమ్మడి రాష్ట్రం కార్యాలయం

సత్తెనపల్లి, ఆంధ్రప్రదేశ్

Ph.No: 98497 07349




# వీగిపోయిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లు

# 278 మంది అనుకూలం...

# 211 మంది వ్యతిరేఖం...

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ల వేగవంతమైన అమలుకు ఉద్దేశించిన కీలక బిల్లు చుక్కెదురైంది. 131వ రాజ్యాంగ సవరణ వీగిపోయింది. కొత్త జనాభా గణనతో సంబంధం లేకుండానే నియోజకవర్గాల పునర్విభజన చేపట్టి, మహిళా కోటాను వెంటనే అమలు చేయాలన్న ప్రతిపాదనను లోక్‌సభ తిరస్కరించింది. శుక్రవారం (ఏప్రిల్ 17) జరిగిన ఈ ఉత్కంఠభరిత ఓటింగ్‌లో మొత్తం 489 మంది ఎంపీలు పాల్గొన్నారు. బిల్లు ఆమోదం పొందడానికి ఎన్‌డీఏ ప్రభుత్వానికి 326 ఓట్లు అవసరం కాగా, కేవలం 278 ఓట్లు మాత్రమే అనుకూలంగా వచ్చాయి. 211 మంది సభ్యులు వ్యతిరేకంగా ఓటు వేయడంతో బిల్లు వీగిపోయింది. జనాభా గణన ప్రక్రియను దాటవేసి పునర్విభజన చేయాలన్న ప్రభుత్వ ప్రయత్నానికి ఈ ఫలితం గట్టి విఘాతంగా మారింది. దీంతో మహిళా రిజర్వేషన్ల అమలుపై సందిగ్ధత నెలకొంది. దేశ రాజకీయ చరిత్రలో పెను మార్పులు తీసుకువస్తుందని భావించిన మహిళా రిజర్వేషన్ బిల్లు (131వ రాజ్యాంగ సవరణ) పార్లమెంట్‌లో చతికిలపడింది. మూడు రోజుల పాటు సాగిన సుదీర్ఘ చర్చలు, ఉత్కంఠభరిత పరిణామాల మధ్య శుక్రవారం (ఏప్రిల్ 17) సాయంత్రం జరిగిన ఓటింగ్ ఫలితం మహిళా లోకానికి నిరాశనే మిగిల్చింది. నియోజకవర్గాల పునర్విభజనతో ముడిపడి ఉన్న ఈ కీలక బిల్లుకు అవసరమైన మూడింట రెండు వంతుల మెజారిటీ లభించకపోవడంతో ఇది ఆమోదం పొందలేకపోయింది.

2 లో

## ఇండి కూటమి సభ్యులు బిల్లును

# వ్యతిరేకించారు



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** మహిళా రిజర్వేషన్ బిల్లుతో పాటు మరో మూడు కీలక బిల్లులపై లోక్‌సభలో సుదీర్ఘ చర్చ ముగిసింది. ఈ సందర్భంగా అమిత్ షా ప్రతిపక్ష 'ఇండి' కూటమి లక్ష్యంగా ఘాటైన విమర్శలు చేశారు. మహిళలకు రిజర్వేషన్లు కల్పించే చారిత్రాత్మక నిర్ణయాన్ని 'ఇండి' కూటమి సభ్యులు వ్యతిరేకించడం విచారకరమని అమిత్ షా అన్నారు.మహిళా సాధికారత కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు మద్దతు ఇవ్వకుండా అడ్డుకోవడం ఎందుకని అమిత్ షా కాంగ్రెస్ పార్టీ మిత్రపక్షాల్ని ప్రశ్నించారు. ప్రస్తుతం ప్రవేశపెట్టిన మూడు బిల్లులకు మహిళా రిజర్వేషన్ల బిల్లుతో విడదీయలేని సంబంధం ఉందని ఆయన వివరించారు. ఈ ప్రక్రియ అంతా ఒక పద్ధతి ప్రకారం సాగుతోందని చెప్పారు నియోజకవర్గాల పునర్విభజనను వ్యతిరేకించడం అంటే.. ఎస్సీ, ఎస్టీ సీట్ల పెంపును వ్యతిరేకించడమేనని అమిత్ షా అన్నారు. జనాభా ప్రాతిపదికన రిజర్వ్‌డ్ సీట్ల సంఖ్య పెరగాలంటే పునర్విభజన అనివార్యమని స్పష్టం చేశారు. ప్రస్తుతం వివిధ లోక్‌సభ నియోజకవర్గాల జనాభాలో తీవ్రమైన వ్యత్యాసాలు ఉన్నాయని, ప్రజాస్వామ్యబద్ధంగా అందరికీ సమాన ప్రాతినిధ్యం దక్కాలంటే పునర్విభజన అవసరమని అమిత్ షా నొక్కి చెప్పారు. వచ్చే సాధారణ ఎన్నికల నాటికి మహిళా రిజర్వేషన్లు క్షేత్రస్థాయిలో అమలు చేసేలా మోదీ ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు వెళ్తోందని అమిత్ షా ప్రకటించారు. సభలో ప్రస్తుతం 56 మంది మహిళా ఎంపీలు ఉండటం శుభపరిణామమని ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

# నారీ శక్తి వందన్ బిల్లుపై రాహుల్ గాంధీ వ్యాఖ్యలు అభ్యంతరకరంగా ఉన్నాయి..

## మంత్రి సత్యకుమార్ ధ్వజం



**విజయవాడ, ఏప్రిల్ 17 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** నారీ శక్తీ వందనం బిల్లుపై పార్లమెంట్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అత్యంత బాధ్యతారహితంగా మాట్లాడారని ఏపీ మంత్రి సత్య కుమార్ యాదవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా సాధికారిత బిల్లుపై, మహిళల అభివృద్ధి గురించి మాట్లాడమంటే ప్రధానమంత్రి నరేంద్రమోదీపై అవహేళనగా మాట్లాడారని ధ్వజమెత్తారు. ఒక దేశ ప్రధానిని పట్టుకుని జాదూఘర్, ఓ మ్యాజిషన్ అని, ఓ సైనిక శక్తిని అవహేళన చేసేలా రాహుల్ గాంధీ మాట్లాడారని.. ఈ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ.. మోదీపై చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కు తీసుకుని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆ అర్హతలు రాహుల్ గాంధీకి ఏమాత్రం లేవు..

దేశ ప్రజలందరికీ రాహుల్ ఫ్రస్ట్రేషన్ అనేది తేటతెల్లమవుతుందని మంత్రి సత్య కుమార్ యాదవ్ విమర్శించారు. ఓ ప్రతిపక్ష నేతగా ఉండాల్సిన అర్హతలు రాహుల్ గాంధీకి ఏమాత్రం లేవని ఎద్దేవా చేశారు. దేశ ప్రధాని మోదీ డెసిషన్, లీడర్ షిప్‌ని ప్రజలందరూ చూశారని వ్యాఖ్యానించారు. దేశ అభివృద్ధి కళ్లముందు కనిపిస్తోందని చెప్పుకొచ్చారు. అంతర్జాతీయంగా భారతదేశానికి ఖ్యాతి తీసుకొచ్చేలా ప్రధాని మోదీ చర్యలు చేపట్టారని ఉద్ఘాటించారు. మన సైనిక శక్తిని, దేశ భద్రతను అవమానించే విధంగా రాహుల్ గాంధీ మాట్లా

2 లో

# తలనొప్పి ప్రసంగం..

## రాహుల్‌పై కంగనా రనౌత్ విసుర్లు



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** లోక్‌సభలో రాహుల్ గాంధీ ప్రసంగం వినడం తలనొప్పిగా మారిందని బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ అన్నారు. పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లుపై రాహుల్ ప్రసంగం అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ, అసలు విషయాలను రాహుల్ పక్కనపెట్టి తన వ్యక్తిగత విషయాలు, బాల్యం ముచ్చట్లు చెప్పడం తనకు తననొప్పి కలిగించిందని అన్నారు. ఆయన ప్రసంగం ఒక న్యూసెన్స్‌లా ఉందని, స్పీకర్ కూడా పార్లమెంటరీ ప్రమాణాలకు లోబడే మాట్లాడాలని రాహుల్‌కు చెప్పారని అన్నారు. రాహుల్ ప్రవర్తన పార్లమెంటును హేళన చేసేలా ఉందని కంగనా రనౌత్ విమర్శించారు. రాహుల్ గాంధీ

2 లో



# హోర్ముజ్ జలసంధి

## పూర్తిగా తెరిచే ఉంటుంది: ఇరాన్


**ఇంటర్నెట్ డెస్క్:** పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో ఇరాన్ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రపంచ రవాణాకు కీలకంగా మారిన హోర్ముజ్ జలసంధిని పూర్తిగా తెరుస్తున్నట్టు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ ప్రకటించారు. కాల్పుల విరమణ ఒప్పంద కాలం ముగిసేవరకూ హోర్ముజ్ పూర్తిగా తెరిచి ఉంటుందని ఎక్స్ వేదికగా వెల్లడించారు.ఇరాన్ తాజా

2 లో

# దిగ్బంధనం విషయంలో

## ట్రంప్ ట్విస్ట్..



2 లో

## మద్యం స్కాం కేసులో వాసుదేవ రెడ్డికి

# బెయిల్ మంజూరు

**విజయవాడ, ఏప్రిల్ 17 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఏపీ మద్యం కుంభకోణం కేసులో ఏ2 నిందితుడు వాసుదేవ రెడ్డికి ఏసీబీ కోర్టు ఈరోజు (శుక్రవారం) బెయిల్ మంజూరు చేసింది. షరతులతో కూడిన బెయిల్ ఇచ్చింది. 2, 4 సోమవారాల్లో విచారణ అధికారుల ఎదుట హాజరవ్వాలని, పాస్‌పోర్ట్ సరెండర్ చేయాలని, లక్ష చొప్పున ఇద్దరు పూచీకత్తులు ఇవ్వాలని ఆదేశించింది. ఇదే కేసులో మరో నిందితుడు

2 లో



# హోర్ముజ్ జలసంధి పూర్తిగా తెరిచే ఉంటుంది: ఇరాన్

ప్రకటనతో.. హోర్ముజ్ జలసంధిలో ఇకపై అన్ని వాణిజ్య నౌకలకు ప్రవేశం ఉంటుంది. అంతర్జాతీయ వాణిజ్య రవాణాకు కీలకమైన ఈ జలమార్గంలో వాణిజ్య నౌకల ప్రయాణాలకు మార్గం సుగమమైంది. ఇరాన్, ఇతర దేశాల మధ్య వాణిజ్య సంబంధాలపై ప్రభావం చూపే ఈ జలమార్గంపై.. కొన్ని నెలలుగా వివాదాలు కొనసాగుతున్నప్పటికీ, కాల్పుల విరమణ సమయం ముగిసేవరకూ.. యథావిధిగా వాణిజ్య రవాణా కొనసాగించవచ్చని ఇరాన్ స్పష్టం చేసింది. కాగా.. హోర్ముజ్ జలసంధి ద్వారా రోజుకు సుమారు 20 శాతం ప్రపంచ క్రూడాయిల్ సరఫరా అవుతుందన్న విషయం తెలిసిందే.

ఈ విషయాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ధ్రువీకరించారు. హోర్ముజ్ జలసంధి పూర్తిగా తెరిచి ఉందని, నౌకల రాకపోకలకు సిద్ధంగా ఉందని ఇరాన్ ప్రకటించినట్టు చెప్పారు. ఈ మేరకు ఇరాన్‌కు ధన్యవాదాలు తెలిపారాయన.

ఇరాన్ ప్రకటనతో అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు ఒక్కసారిగా దిగొచ్చాయి. బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 8 శాతం మేర పతనమై 90 డాలర్లకు చేరింది. డబ్ల్యూటీఐ మే నెల కాంట్రాక్ట్ 9.8 శాతం తగ్గి.. బ్యారెల్ ధర సుమారు 85 డాలర్లకు చేరుకుంది.

## నారీ శక్తి వందన్ బిల్లుపై రాహుల్ గాంధీ వ్యాఖ్యలు అభ్యంతరకరంగా ఉన్నాయి.. మంత్రి సత్యకుమార్ ధ్వజం

డటం అత్యంత హేయమని ఆగ్రహించారు. పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పేలా ప్రధాని మోదీ అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నారని ప్రస్తావించారు.

ప్రజల విజ్ఞతను రాహుల్ గాంధీ ప్రశ్నిస్తున్నారా..?

సైనికుల బలం మన దేశ భద్రత సత్తా ఏంటో తెలిసి పాకిస్థాన్ కూడా తమపై దాడులు జరిగాయని ఒప్పుకుందని మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు. అలాంటి దేశ భద్రతపై, సైనికులను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేశారని తెలిపారు. ఏ శక్తివంతమైన దేశానికి మన దేశం తీసిపోకుండా చేశారని చెప్పారు. నల్లధనాన్ని కట్టడి చేసినందుకు దేశ ప్రజలందరూ స్వాగతించారని అన్నారు. ప్రజల విజ్ఞతను రాహుల్ గాంధీ ప్రశ్నిస్తున్నారా..? అని దుయ్యబట్టారు. ఎవరి హయాంలో ఎలా పాలనా సాగిందో ప్రజలందరూ మర్చిపోలేదని చెప్పారు. 2జీ స్కాం దగ్గర నుంచి కోల్ స్కాం వరకు లక్షల కోట్లు ఏవిధంగా దోచుకున్నారో అందరికీ తెలుసునని అన్నారు. మహిళల సాధికారత కోసం తీసుకొస్తున్న బిల్లును వ్యతిరేకించటం రాహుల్ గాంధీ మనస్తత్వం ఏంటో అర్థమవుతుందని విమర్శించారు. అవినీతి, ఆరోపణ లేకుండా అత్యంత పారదర్శకంగా మోదీ పాలన అందిస్తున్నారని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

# తలనొప్పి ప్రసంగం.. రాహుల్‌పై కంగనా రనౌత్ విసుర్లు

తన ప్రసంగంలో డీలిమిటేషన్ బిల్లుపై విమర్శలు గుప్పించారు. ఇందువల్ల మహిళా సాధికారతకు ఒరిగేదేమీ ఉండదన్నారు. దేశ ఎలక్ట్రోరల్ మ్యాప్‌ను మార్చే ప్రయత్నమే జరుగుతోందని ప్రభుత్వాన్ని విమర్శించారు. ఇది కులగణనను బైపాస్ చేసే ప్రయత్నమేనని చెప్పారు. 'ఇది మహిళా బిల్లు కాదనేది మొదటి సత్యం. ఇందువల్ల మహిళా సాధికారికకు ఒరిగేదేమీ ఉండదు. ఇది దేశ ఎన్నికల ముఖచిత్రాన్ని మార్చేందుకు జరుగుతున్న ప్రయత్నం మాత్రమే' అని అన్నారు. పార్లమెంటు, విధానసభల్లో ఓబీసీలకు అధికారంలో ప్రాతినిధ్యం కలిగించే ఉద్దేశం ప్రభుత్వానికి లేదన్నారు. ఇప్పుడు కులగణనతో సంబంధం లేకుండా డీలిమిటేషన్ ఎందుకు జరుగుతోందని ప్రశ్నించారు. విపక్షాలన్నీ దీన్ని ఓడిస్తాయని స్పష్టం చేశారు.

## లోక్‌సభలో వీగిపోయిన మహిళా రిజర్వేషన్ బిల్లు

లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ప్రకటించిన వివరాల ప్రకారం.. సభలో మొత్తం 528 ఓట్లు పోలయ్యాయి. రాజ్యాంగ సవరణ బిల్లు నెగ్గాలంటే కనీసం 352 ఓట్లు (2/3 వంతు) అనుకూలంగా రావాల్సి ఉండగా, కేవలం 298 ఓట్లు మాత్రమే మహిళా బిల్లుకు అనుకూలంగా పడ్డాయి. బిల్లుకు వ్యతిరేకంగా 230 ఓట్లు నమోదయ్యాయి. అంటే, మ్యాజిక్ ఫిగర్‌కు మరో 54 ఓట్ల దూరంలో బిల్లు ఆగిపోయింది. తొలి రౌండ్‌లోనూ 489 ఓట్లు పోలవగా, అక్కడ కూడా 278 ఓట్లతో మెజారిటీని అందుకోలేకపోయింది.మహిళా బిల్లుపై చర్చ సందర్భంగా సభలో అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం సాగింది. దేశాభివృద్ధిలో మహిళల భాగస్వామ్యం పెరగాలంటే ఈ బిల్లుకు అన్ని పార్టీలు ఏకగ్రీవంగా మద్దతు ఇవ్వాలని ప్రధాని నరేంద్ర మోదీ కోరారు. అయితే, ఈ బిల్లులోని నిబంధనలపై విపక్షాలు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేశాయి. ముఖ్యంగా నియోజకవర్గాల పునర్విభజన అంశాన్ని బిల్లుతో లింక్ చేయడంపై ప్రతిపక్షాలు మండిపడ్డాయి.కేంద్ర హోం మంత్రి అమిత్ షా నియోజకవర్గాల పునర్విభజన ఆవశ్యకతను గట్టిగా వినిపించారు. "ప్రస్తుతం ఒక ఎంపీ నియోజకవర్గంలో 60 వేల మంది ఓటర్లు ఉంటే, మరొక చోట 49 లక్షల మంది ఉన్నారు. ఇంత భారీ వ్యత్యాసం ఉన్నప్పుడు ఎంపీలు తమ ఓటర్లకు న్యాయం చేయడం అసాధ్యం" అని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగం కాలానుగుణంగా పునర్విభజనకు అవకాశం కల్పిస్తోందని, ప్రజల అంచనాలకు అనుగుణంగా ప్రాతినిధ్యం ఉండాలని ఆయన స్పష్టం చేశారు. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకించారు. దీనిని ఒక బూటకపు బిల్లుగా అభివర్ణిస్తూ, మహిళలకు అధికారం కల్పించడం కంటే ఎన్నికల మ్యాప్‌ను మార్చే రాజకీయ వ్యూహం దీని వెనుక ఉందని ఆరోపించారు. "2023లో బిల్లు తెచ్చినప్పుడే అమలుకు ఏళ్లు పడుతుందని చెప్పారు. అసలు సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికే ప్రభుత్వం ఈ ఎత్తుగడ వేసింది" అని ఆయన విమర్శించారు.

ప్రభుత్వం దీనిని మహిళా సాధికారతకు వేసిన పునాదిగా అభివర్ణిస్తుండగా, ప్రతిపక్షాలు మాత్రం దీనిని రాజకీయ లెక్కలతో కూడిన వ్యవస్థాగత మార్పుగా చూస్తున్నాయి. ఏది ఏమైనా, దశాబ్దాల కాలంగా నానుతున్న మహిళా రిజర్వేషన్ అంశం మరోసారి పార్లమెంటరీ గడప దాటలేకపోవడం 50 శాతం జనాభా ఆశలపై నీళ్లు చల్లినట్లయింది.

# దిగ్బంధనం విషయంలో ట్రంప్ ట్విస్ట్..

న్యూయార్క్, ఏప్రిల్ 17: గత కొంతకాలంగా ప్రపంచ దేశాలను ఇబ్బంది పెడుతున్న హోర్ముజ్ జలసంధి సమస్య తీరిపోయింది. హోర్ముజ్‌ను పూర్తిగా తెరుస్తున్నట్లు ఇరాన్ ప్రకటించింది. అమెరికాతో చేసుకున్న కాల్పుల విరమణ ఒప్పందం పూర్తయ్యే వరకు హోర్ముజ్‌ను పూర్తిగా తెరిచే ఉంచుతామని తెలిపింది. హోర్ముజ్ జలసంధిలో ఇకపై అన్ని వాణిజ్య నౌకలకు ప్రవేశం ఉంటుందని వెల్లడించింది. ఈ మేరకు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ తన ఎక్స్ ఖాతాలో శుక్రవారం ఓ పోస్టు పెట్టారు.ఇరాన్‌కు కృతజ్ఞతలు చెప్పిన ట్రంప్..

హోర్ముజ్ జలసంధిని పూర్తిగా ఓపెన్ చేస్తూ ఇరాన్ తీసుకున్న నిర్ణయంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. ఈ మేరకు తన సొంత సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ది ట్రూత్'లో వరుస పోస్టులు పెట్టారు. ఓ పోస్టులో.. 'హోర్ముజ్ జలసంధిని పూర్తిగా తెరుస్తున్నట్లు ఇరాన్ ప్రకటన చేసింది. ధన్యవాదాలు' అని రాసుకొచ్చారు.

అప్పటి వరకు అమల్లో దిగ్బంధనం..

ఇరాన్‌తో చర్చలు విఫలమైన నేపథ్యంలో అమెరికా సెంట్రల్ కమాండ్ హోర్ముజ్‌ను బ్లాక్ చేసిన సంగతి తెలిసిందే. గతకొద్దిరోజుల నుంచి దిగ్బంధనం కొనసాగుతోంది. ఇరాన్ హోర్ముజ్‌ను పూర్తిగా తెరుస్తున్నట్లు ప్రకటించినా ట్రంప్ మాత్రం హోర్ముజ్ దిగ్బంధనం విషయంలో వెనక్కు తగ్గటం లేదు. ఇరాన్‌తో అమెరికా లావాదేవీలు నూటికి నూరు శాతం పూర్తయ్యే వరకు పూర్తి స్థాయిలో దిగ్బంధనం అమల్లో ఉంటుందని తేల్చి చెప్పారు.

# మద్యం స్కాం కేసులో వాసుదేవ రెడ్డికి బెయిల్ మంజూరు

ప్రణయ్ ప్రకాశ్ బెయిల్ పిటిషన్‌ను ఏసీబీ కోర్టు డిస్మిస్ చేసింది. ఇదే కేసులో మరో ముగ్గురు నిందితులు ధనుంజయ రెడ్డి, బాలాజీ గోవిందప్ప, కృష్ణమోహన్ రెడ్డిల రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌పై విచారణ పూర్తి చేసింది. ఈ తీర్పును ఏప్రిల్ 24వ తేదీకి ఏసీబీ కోర్టు వాయిదా వేసింది.

# 63వ రోజు ప్రజల వద్దకు ప్రవీణ్

### 100రోజులు 100 గ్రామాలు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



**( క్రైమ్ కౌంటర్)( నాయక్.)** (బెల్లంకొండ )మండలం == సెంటర్ లో వంద రోజులు 100 గ్రామాలు ప్రజల వద్దకు ప్రవీణ్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ప్రజల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలు వెంటనే పరిష్కారమయ్యేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సమయం పట్టే సమస్యలను నిర్ణిత సమయంలో పరిష్కరించాలని సూచించారు. గ్రామాల్లో ఉన్న లింక్ రోడ్లను నిర్మించడంతో పాటు డొంక రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తున్నామన్నారు. గ్రామ సచివాలయ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించి గ్రామాన్ని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. గ్రామంలో వీధి లైట్లు,విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కూటమి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా పనిచేయాలని సూచించారు. గ్రామ ప్రజలతో మమేకమై వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా పనిచేయాలన్నారు. గ్రామ నాయకులతో సమావేశమై కలిసి కట్టుగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కృషి చేయాలన్నారు. గ్రామంలోని కార్యకర్తల ఇళ్లలో జరిగిన కార్యక్రమాల నేపథ్యం వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాలతో మాట్లాడారు. కార్యకర్తలకు ఎలాంటి సమస్య తలెత్తినా వారికి అండగా నిలుస్తామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, మండల,గ్రామ అధికారులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జనాభా గణన పై తాసిల్దారు ధనలక్ష్మి ఆధ్వర్యంలో ర్యాలీ :

**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** పెదకూరపాడు మండల తాసిల్దార్ ధనలక్ష్మి ఆధ్వర్యంలో శుక్రవారం పెదకూరపాడు గ్రామంలో జనాభా గణనపై భారీ ర్యాలీ నిర్వహించారు . ఈ కార్యక్రమంలో జనాభా లెక్కలు సేకరించే ఇన్ని మోరేటర్లు సూపర్వైజర్లు ఇతరత్రా అధికారులు భారీ ఎత్తున పాల్గొన్నారు.



# నైట్ ప్యాంటుతో ఆఫీసుకు హాజరు... ఉద్యోగి సస్పెన్షన్



**బాపట్ల ఏప్రిల్ 17 (క్రైమ్ కౌంటర్):** కార్యాలయానికి నైట్ ప్యాంటుతో హాజరైన డిజిటల్ అసిస్టెంట్‌పై జిల్లా కలెక్టర్ డా. వి. వినోద్ కుమార్ కఠిన చర్యలు తీసుకున్నారు. గురువారం స్థానిక 5వ వార్డు సచివాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. విధుల్లో నిర్లక్ష్యంగా, అనుచిత దుస్తులతో విధులకు హాజరైన ఉద్యోగిని గమనించిన కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే అతనిని సస్పెండ్ చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.


అదేవిధంగా, గడువు ముగిసిన 11 అర్జీలు ఇంకా పెండింగ్‌లో ఉండటంపై కూడా అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజా సేవల్లో నిర్లక్ష్యం అస్సలు సహించబోమని, అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని కలెక్టర్ హెచ్చరించారు.

## వేటపాలెంలో శిరో రక్ష -ప్రాణ రక్ష ర్యాలీ




**వేటపాలెం, ఏప్రిల్ 17 (క్రైమ్ కౌంటర్):** రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు వేటపాలెం ఎస్ఐ మరియు పోలీసు సిబ్బంది ఆధ్వర్యంలో 'శిరో రక్ష -- ప్రాణ రక్ష' కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సుమారు 40 ఆటోలతో వేటపాలెం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.ర్యాలీ సందర్భంగా హెల్మెట్ వినియోగం ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే 'శిరో రక్ష -- ప్రాణ రక్ష' సందేశంతో కూడిన వాల్ పోస్టర్లను ఆటోలు, బస్సులపై అంటించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించడం తప్పనిసరి అని పోలీసులు సూచించారు.

## ఇంటర్ ఫెయిలైన విద్యార్థులకు శ్రీ తులసి ఎడ్యుకేషనల్ అండ్ గైడెన్స్ ట్రస్ట్ చేయూత



**చీరాల, ఏప్రిల్ 17 (క్రైమ్ కౌంటర్):** ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు శ్రీ తులసి ఎడ్యుకేషనల్ అండ్ గైడెన్స్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ కె. మురళీకృష్ణ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా ఎంసెట్ కోచింగ్ పొందుతున్న విద్యార్థులు ఈసారి ఇంటర్ ఫలితాలలో అత్యున్నత మార్కులు సాధించారని చెప్పారు. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించి సత్కరించినట్లు తెలిపారు.అలాగే, పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించలేకపోయిన విద్యార్థులు నిరుత్సాహానికి లోనవకుండా ఉండాలని సూచించారు. పరీక్షలు జీవితం లో ఒక భాగం మాత్రమేనని, వాటి కారణంగా ఆత్మహత్యల వంటి అగాయిత్యాలకు పాల్పడకూడదని ఆయన హెచ్చరించారు.ఫెయిల్ అయిన విద్యార్థులకు తమ ట్రస్ట్ ద్వారా ప్రత్యేక శ్రద్ధతో ఉచిత శిక్షణ అందించి, తిరిగి పరీక్షలకు సిద్ధం చేసే వరకు అనుభవజ్ఞులైన అధ్యాపకులతో మార్గదర్శనం చేస్తామని తెలిపారు. అంతేకాకుండా, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులు మంచి ఎంసెట్ కోచింగ్ పొందేందుకు కూడా తమ సంస్థ సహాయం అందించేందుకు సిద్ధంగా ఉందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

క్రైం కౌంటర్ గుంటూరు

# జాండ్రపేటలో ఆస్తి వివాదం హింసాత్మకం-షాపు ధ్వంసం, ఇద్దరికి తీవ్ర గాయాలు




**చీరాల, ఏప్రిల్ 17 (క్రైమ్ కౌంటర్):** బాపట్ల జిల్లా చీరాల మండలం జాండ్రపేటలో ఆస్తి వివాదం ఉద్రిక్తతలకు దారితీసి కుటుంబంలో ఘర్షణ చోటుచేసుకుంది. జాండ్రపేటకు చెందిన కర్ణ హ్యాండ్లూమ్స్ కుటుంబంలో గురువారం సాయంత్రం ఈ ఘటన జరిగింది. ఆస్తి పంపకాల విషయంలో నెలకొన్న భేదాభిప్రాయాలు క్రమంగా పెరిగి కుటుంబ సభ్యుల మధ్య వివాదం చెలరేగింది. ఈ క్రమంలో కర్ణ హ్యాండ్లూమ్స్ షాపు యజమాని కర్ణ వెంకట్ మరియు ఆయన తల్లి రోజాపై తీవ్ర దాడి జరిగినట్లు స్థానికులు తెలిపారు. ఈ ఘటనలో ఇద్దరూ తీవ్రంగా గాయపడగా, వారికి చికిత్స అందిస్తున్నారు. దాడి సమయంలో షాపులోని అద్దాలు ధ్వంసం చేయడంతో పాటు సీసీ కెమెరాలను పగులగొట్టినట్లు, సిబ్బందిపై కూడా దాడి చేసి గాయపరిచినట్లు సమాచారం. ఈ ఘటనలో భారీ ఆస్తి నష్టం



సంభవించినట్లు చెబుతున్నారు. స్థానికుల వివరాల ప్రకారం, ఈ ఆస్తి వివాదం చాలా కాలంగా కొనసాగుతుండగా, ఇటీవల మరింత ఉద్రిక్తమై హింసాత్మకంగా మారింది. ఘటనతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు సమాచారం.

## రామాపురం తీరంలో నో డెవలప్మెంట్ జోన్‌లో ఇసుక దిబ్బల చదునీకరణ - మత్స్యకారుల ఆందోళన



**రామాపురం ఏప్రిల్ 17 (క్రైమ్ కౌంటర్ ) :** వేటపాలెం మండలం రామాపురం సముద్ర తీరంలో పర్యావరణ నిబంధనలకు విరుద్ధంగా కార్యకలాపాలు జరుగుతున్నాయంటూ స్థానిక మత్స్యకారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సముద్ర అలల రేఖ (హెచ్ టి లైన్) నుండి 200 మీటర్ల పరిధిలో ఉన్న నో డెవలప్మెంట్ జోన్‌లో, గత నాలుగు రోజులుగా బీచ్ రోడ్ హద్దుగా ఉన్న ఇసుక దిబ్బలను జేసీబీలు, ట్రాక్టర్లతో చదును చేస్తున్నట్లు సమాచారం. ఈ చర్యలకు స్థానిక మత్స్యకారులు అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ, "పర్యాటక అభివృద్ధి" పేరుతో జిల్లా కలెక్టర్ అనుమతి ఉందని పేర్కొంటూ పనులు కొనసాగించినట్లు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై సమాచారం అందుకున్న అటవీ శాఖ అధికారులు సాయంత్రం సుమారు 4 గంటల సమయంలో అక్కడికి చేరుకుని జేసీబీలు, ట్రాక్టర్లను అడ్డుకున్నారు. దీంతో అక్కడ పనిచేస్తున్న వారు యంత్రాలను వదిలి పరారైనట్లు తెలిసింది. ప్రస్తుతం పరిస్థితిని సమీక్షిస్తున్న రెవెన్యూ అధికారులు రామాపురం గ్రామ పెద్దలతో చర్చలు జరుపుతున్నారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు వెలుగులోకి రావాల్సి ఉంది.

## శ్రీధర్ ఇంటికి క్యూ కట్టిన తెలుగు తమ్ముళ్లు





**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులుగా నియామకం చేపట్టిన పల్నాడు జిల్లా మాజీ అధ్యక్షులు, పెదకూరపాడు మాజీ శాసనసభ్యులు కొమ్మాలపాటి శ్రీధర్ ఇంటికి తెలుగు తమ్ముళ్లు క్యూ కట్టారు. తమ అభిమాన నాయకునికి రాష్ట్రస్థాయి పదవి తెలుగుదేశం పార్టీ అధిష్టానం చంద్రన్న లోకేష్ బాబు ఇవ్వటంతో కార్యకర్తల్లో ఉత్సాహం ఏర్పడింది. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన ఇంటికి భారీ ఎత్తున పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తెలుగు తమ్ముళ్లు, కొమ్మలపాటి అభిమానులు అభిమానులు వెళ్లి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

## చంద్రన్నను మర్యాద పూర్వకంగా కలిసిన కోమ్మలపాటి




**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ని మర్యాద పూర్వకంగా కలిసిన తెలుగుదేశం పార్టీ రాష్ట ఉపాధ్యక్షులు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ రాష్ట్ర కమిటీ లో స్థానం కల్పించినందుకు ధన్యవాదములు తెలియజేసిన కొమ్మాలపాటి శ్రీధర్ .

## మట్టి ఖర్చులకు చౌదరి ఆర్థిక సహాయం



**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** మానవత్వం చాటుకున్న సౌమిత్ చౌదరి శుక్రవారం పెదకూరపాడు మండలం,లింగంగుంట్ల గ్రామంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్త కుంభ వెంకటనారాయణ భార్య లక్ష్మి మరణించగా వారి నివాసానికి వెళ్లి భౌతికాయానికి పూలమాలవేసి నివాళులర్పించి మట్టి ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయ అందించిన పెదకూరపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువనాయకులు మేదరమెట్ల సౌమిత్ చౌదరి.

## శ్రీధర్ కు శుభాకాంక్షలు తెలిపిన ఘంటా రాజేష్

**: క్రైం కౌంటర్ కోటేశ్వరరావు అమరావతి న్యూస్ :** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నియమితులైన కొమ్మాలపాటి శ్రీధర్ ను అమరావతి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు గంట రాజేష్ శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా కొమ్మలపాటికి హృదయపూర్వక ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పలు ప్రజా సమస్యలపై ఎంపీడీవో కు వినతి పత్రం



**చీరాల, ఏప్రిల్ 17 (క్రైమ్ కౌంటర్):** చీరాల మండలంలోని ప్రజా సమస్యలతో పాటు గ్రామాలలో ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించిన పశువుల నీటి తొట్టెల నాణ్యత, వినియోగం మరియు నిర్వహణపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం చీరాల మండల ఎంపీడీవో యన్. విజయ ని కలిసి వినతి పత్రం అందజేశారు. గ్రామాల్లో నిర్మించిన పశువుల నీటి తొట్టెలు అనేక చోట్ల నాణ్యత లోపాలు, సరైన వినియోగం లేకపోవడం, నిర్వహణ లోపాలు ఉన్నాయని ప్రతినిధులు పేర్కొన్నారు. వీటిని పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని వారు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం స్టేట్ సెక్రటరీ నాశిన మణికుమార్, చీరాల అసెంబ్లీ కన్వీనర్ అరవపల్లి కుమార్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సాయల కృష్ణార్జున్, చీరాల మండల అధ్యక్షుడు బక్కా మనోహర్ రెడ్డి, బాపట్ల జిల్లా బీజేపీ సోషల్ మీడియా ఇన్‌ఛార్జ్ తాడివలస దేవరాజు, మండల ప్రధాన కార్యదర్శి తడవర్తి రఘునాథ్, పేర్ల బ్రహ్మయ్య తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## లోకేష్ బాబుకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమితులైన సందర్భంగా శుక్రవారం నారా లోకేష్ ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ .

## అమ్మవారి తిరుణాల మహోత్సవంలో పాల్గొన్న డాక్టర్ గజ్జల



**క్రైంకౌంటర్ కూడా సత్తెనపల్లి నియోజకవర్గం :** ముప్పాళ్ళ మండలం మాదల గ్రామంలో మహంకాళి అమ్మవారి తిరునాళ్ల మహోత్సవం సందర్భంగా గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఏర్పాటుచేసిన ఎలక్ట్రానిక్ ప్రభ వర్ద ప్రసంగిస్తున్న సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త

డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి

ఈ కార్యక్రమంలో నాయకులు డాక్టర్ గజ్జల నాగభూషణ్ రెడ్డి, ముప్పాళ్ళ మండల కన్వీనర్ నక్కా శ్రీనివాసరావు, సత్తెనపల్లి పట్టణ కన్వీనర్ సహారా మౌలాలి, సత్తెనపల్లి రూరల్ మండల కన్వీనర్ రాయపాటి పురుషోత్తమరావు, మారూరి జగన్మోహన్ రామలింగారెడ్డి, ఇందూరు నరసింహారెడ్డి, కళ్ళం విజయ్ భాస్కర్ రెడ్డి, షేక్ సైదా, ఎంపీటీసీ అంజి బాబు, తిరుమల శెట్టి అయ్యప్ప , మకలరావు, ఎంపీటీసీ గుంటూరు సైదా, నల్లబోతు వెంకటేశ్వర్లు, తోడేందుల కిరణ్, మాబు, యర్రం కోటేశ్వరరావు, రాయపాటి సాంబశివరావు, సైదా డీలర్, సాయి, శ్రీను,సుబ్బారావు,ముని, మార్పుల శ్రీనివాసరెడ్డి, గుణం శివారెడ్డి, తాళ్ల కళ్యాణ, శ్రీరాములు, గోగుల శ్రీనివాసరావు,రాజు తదితరులు పాల్గొన్నారు.



## లోకేష్ బాబుకు శుభాకాంక్షలు తెలిపిన జానీ

**: క్రైంకౌంటర్ కోటేశ్వరావు పెదకూరపాడు నియోజకవర్గం :** తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమితులైన సందర్భంగా నారా లోకేష్ ని కలిసి హృదయపూర్వక ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షులు జాన్ సైదా . ఈ సందర్భంగా జానీ మాట్లాడుతూ లోకేష్ బాబు గారు మరెన్నో పదవులు అలంకరించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు ఈ కార్యక్రమంలో పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

## లోకేష్ బాబుకి శుభాకాంక్షలు తెలిపిన నందిగం ఆశీర్వాదం



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెద్దకూరపాడు నియోజకవర్గం :** తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమితులైన సందర్భంగా నారా లోకేష్ ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ప్రతినిధులు అచ్చంపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నందిగం ఆశీర్వాదం, జిల్లా కార్యనిర్వా కార్యదర్శి పాటిబండ్ల బాపిరాజు , ఏఎంసీ వైస్ చైర్మన్ రాయుడి సాంబశివరావు, వెనుగండ్ల కోటయ్య , క్లస్టర్ ఇంచార్జ్ బత్తుల శ్రీనివాసరావు, ఎడ్లపల్లి బుచ్చిబాబు, షేక్ కాసుల, కోట చంటి, బత్తుల గోపి, శివశంకర్, సందిపోగు వెంకట్రావు తదితరులు

## తిరుణాల మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ గజ్జల



**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు సత్తెనపల్లి నియోజకవర్గం :** సత్తెనపల్లి రూరల్ మండలం లక్కరాజు గార్లపాడు గ్రామంలో వేంచేసి ఉన్న నాగమయ్య స్వామి వారి తిరుణాల మహోత్సవంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్న సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి అనంతరం గ్రామస్తులు ఏర్పాటుచేసిన ఎలక్ట్రానిక్ ప్రభ వద్ద భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు.

ఈ కార్యక్రమంలో నాయకులు డాక్టర్ గజ్జల నాగభూషణ్ రెడ్డి, మండల కన్వీనర్ రాయపాటి పురుషోత్తమ రావు, కళ్ళం విజయభాస్కర్ రెడ్డి, జడ్పిటిసి సంకటి నాగేశ్వరమ్మ సామ్సన్, మారూరి జగన్మోహన్ రామలింగారెడ్డి, చిలకా జైపాల్,గోపిదేశి శివయ్య ,జొన్నలగడ్డ కోటేశ్వర రావు ,అధ్యపటి విశ్వేశ్వరరావు,కొలికొండ బాజీ ,జొన్నలగడ్డ వెంకటరావు, బద్దినేది వెంకటేశ్వర్లు,యర్రసని లక్ష్మయ్య, గోపిదేశి మీరయ్య,
నేలటూరు మరియదాస్, బద్ది నేది చిన్న బాలయ్య, గోపిదేశి పుల్లారావు , పాలేటి యెహాహోన్ ,పిల్లకదుపు సుబ్బారావు ,చంటి,బద్రి,కోటయ్య ,నాగమల్లేశ్వరరావు,పిచ్చయ్య ,నవీన్, జొన్నలగడ్డ చంటి, అచ్చిబాబు,జంగాల సీఎం, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉర్దూ అకాడమీకి 'బడ్జెట్' వెలుగులు.. మైనారిటీల్లో నూతన ఉత్తేజం

## రూ. 2.75 కోట్ల నిధుల కేటాయింపుపై ముస్లిం మైనారిటీల హర్షాతిరేకాలు

**చీరాల ఏప్రిల్ 17 (క్రైమ్ కౌంటర్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉర్దూ భాషా పరిరక్షణకు, అకాడమీ బలోపేతానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసింది. 2025–26 ఆర్థిక సంవత్సరానికి గాను రాష్ట్ర బడ్జెట్‌లో ఉర్దూ అకాడమీ అభివృద్ధి కోసం రూ. 2.75 కోట్లు కేటాయించడం పట్ల చీరాల ప్రాంతంలోని ముస్లిం మైనారిటీ వర్గాల్లో సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. మైనారిటీల సంక్షేమం పట్ల కూటమి ప్రభుత్వం చూపుతున్న చిత్తశుద్ధికి ఈ నిధుల కేటాయింపే నిదర్శనమని పలువురు నేతలు కొనియాడారు.

సంయుక్త కృషితోనే నిధుల మంజూరు:

మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ మరియు ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫరూఖ్ షబ్లీల నిరంతర పర్యవేక్షణ, కృషితోనే అకాడమీకి ఈ స్థాయిలో నిధులు మంజూరయ్యాయని మైనారిటీ పెద్దలు భావిస్తున్నారు. మైనారిటీల అభ్యున్నతికి నిరంతరం పాటుపడే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ముస్లింల పక్షపాతిగా ఉర్దూ అకాడమీ పురోభివృద్ధికి తగిన ప్రాధాన్యతనిచ్చారని మైనారిటీ పెద్దలు పేర్కొన్నారు.

ఉర్దూ భాషాభివృద్ధికి 'శక్తి':

ఈ నిధుల కేటాయింపుపై చీరాల ఉర్దూ అకాడమీ కంప్యూటర్ ట్రైనింగ్ సెంటర్ మరియు ఉర్దూ లైబ్రరీ సభ్యులు సయ్యద్ షమీమ్ బేగం, నూర్జహాన్ మరియు సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. మైనారిటీ యువతకు సాంకేతిక విద్యను అందించడంతో పాటు, ఉర్దూ భాషా సాహిత్యాలను ప్రోత్సహించడానికి ఈ



నిధులు వెన్నుముకలా నిలుస్తాయన్నారు. ఉర్దూ అకాడమీ ద్వారా మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి, భాషా పరిరక్షణకు ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

అకాడమీ పురోభివృద్ధికి మార్గం సుగమం:

గత కొన్నేళ్లుగా సరైన నిధులు లేక ఇబ్బందులు ఎదుర్కొన్న ఉర్దూ అకాడమీకి, ప్రస్తుత బడ్జెట్ కేటాయింపులు నూతనోత్తేజాన్ని ఇస్తాయని మైనారిటీ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. నిధుల కేటాయింపు పట్ల కృతజ్ఞతగా ముస్లిం మైనారిటీ పెద్దలు ముఖ్యమంత్రికి, మంత్రి ఫరూక్ కి, చైర్మన్ ఫరూఖ్ షబ్లీ కి కృతజ్ఞతలు తెలియజేశారు.


# మొక్కజొన్న పంట కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** రైతుకు గిట్టుబాటు ధర కల్పించాలి సమన్వయకర్త డాక్టర్ గజ్జలపల్నాడు జిల్లా రొంపిచర్ల మండలం రొంపిచర్ల వ్యవసాయ మార్కెట్ యార్డ్ వద్ద రైతులకు పంట కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలియజేసిన వైఎస్ఆర్సిపి నాయకులు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి మాట్లాడుతూ తక్షణమే రైతులకు పంట కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని తగిన మద్దతు ధర కల్పించాలని నాడు వైసీపీ ప్రభుత్వంలో రైతులకు పంట ధరల స్థిర నిధి కింద 3 వేల కోట్ల రూపాయలు కేటాయించారని తుఫాను వలన నష్టపోయిన రైతులకు నష్టపరిహారం వెంటనే చెల్లించారని రైతు భరోసా కేంద్రాల ద్వారా పంటను కొనుగోలు చేసి ప్రతి రైతులకు అండగా నిలిచిందని నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తుఫాన్ వలన నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించలేదని రైతులకు ఎరువులు అందించడంలో విఫలమైందని అధిక పెట్టుబడులతో రైతన్న ఇబ్బందులకు గురవుతున్నారని నేడు పంటను కొనుగోలు చేయడంలో కూడా కూటమి ప్రభుత్వం విఫలమైందని రైతన్నకు న్యాయం జరగాలని వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి పంటను కొనుగోలు చేసి గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని లేనిపక్షంలో రైతులకు అండగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గురజాల మాజీ శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి, గురజాల నియోజకవర్గ పరిశీలికులు పడాల శివారెడ్డి, రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ మండల గ్రామ వార్డు పార్టీ అనుబంధ విభాగాల బాధ్యులు ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుతో గుడిపూడి చినరాజు

**: క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** ఇటీవల అమరావతి గ్రామానికి అన్నా క్యాంటీన్ ప్రారంభోత్సవానికి హాజరైన సీఎం చంద్రబాబును రాష్ట్ర చిన్న తరహా పరిశ్రమల శాఖ (ఎమ్మెస్ ఎంఈ) డైరెక్టర్ గుడిపూడి చిన్నరాజు ఎమ్మెల్యే భాష్యం తో కలిసి ఎలిప్యాడ్ వద్ద సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో పెదకూరపాడు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేయాలని చినరాజుకు సూచించారు. ఇచ్చిన శాఖను సమర్థవంతంగా నిర్వహించాలని చంద్రబాబు చినరాజుతో అన్నారు . చంద్రబాబును ఆత్మీయంగా కలిసినందుకు చినరాజు సంతోషం వ్యక్తం చేశారు.



## వంగవీటి రాధాకృష్ణకు నామినేటెడ్ పదవి?



**ఏప్రిల్ 17 క్రైమ్ కౌంటర్ న్యూస్):** వంగవీటి రాధాకృష్ణకు త్వరలో నామినేటెడ్ పదవి దక్కే అవకాశం ఉందని ప్రచారం జోరుగా సాగుతోంది. ఇటీవల చంద్రబాబు పిలుపు మేరకు ఆయనను ప్రత్యేకంగా కలిసి చర్చించారని తెలుస్తోంది. ఈ భేటీ తర్వాత రాధాకృష్ణ ఉత్సాహంగా కనిపించారని టాక్. కూటమి అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయినా, ఆయనకు ఎలాంటి నామినేటెడ్ పదవి దక్కలేదు. ఎమ్మెల్సీ, రాజ్యసభ పదవుల ఎంపిక సమయంలో ఆయన పేరు వినిపించినా, చివరి నిమిషంలో నిరాశ ఎదురైంది. కానీ ఈ సారి ఆయనకు పదవి ఖాయమైనట్లు సమాచారం.

## పండుగలా కొండపల్లి బొమ్మల మేళా: ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్

**ఏప్రిల్ 17 క్రైమ్ కౌంటర్ న్యూస్):** : కొండపల్లి బొమ్మల మేళా మూడు రోజుల పాటు పండగలా నిర్వహిస్తామని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీ శా వెల్లడించారు. ఏప్రిల్18న ప్రారంభమై.. 20వ తేదీతో ముగుస్తాయని తెలిపారు. శుక్రవారం విజయవాడలో కొండపల్లి బొమ్మల మేళా ఏర్పాటు కోసం జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ లక్ష్మీ శా మాట్లాడుతూ.. అందులో కీలు గుర్రాలు, తోలుబొమ్మలాటలు, కొండపల్లి బొమ్మల ఎగ్జిబిషన్, బొమ్మల కొలువు తదితర ఆకర్షణీయమైన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఈ మేళా వల్ల కొండపల్లి బొమ్మలకు ప్రఖ్యాతి రావడమే కాకుండా, టూరిజం రంగం కూడా అభివృద్ధి చెందుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.అలాగే ఏప్రిల్18వ తేదీ ఉదయం కొండపల్లి కోటపై హెరిటేజ్ వాక్‌తోపాటు ట్రెక్కింగ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ లక్ష్మీ శా చెప్పారు. కొండపల్లిలోని ప్రత్యేక హస్తకళాకారులను ప్రోత్సహిస్తూ.. వారు చేస్తున్న కళకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడం కోసమే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కలెక్టర్ వివరించారు. ఈ కొండపల్లి మేళాపై ప్రజలలో కూడా మంచి చైతన్యం కనిపిస్తోందన్నారు. మరి ముఖ్యంగా కొండపల్లి హస్త కళాకారుల్లో ఒక విధమైన కొత్త ఉత్సాహం కనిపిస్తోందని సంతోషం వ్యక్తం చేశారు.

ఈ మేళాకు పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్, స్థానిక లోక్ సభ సభ్యుడు కేశినేని చిన్ని, పర్యాటక శాఖ కార్యదర్శి అజయ్ జైన్‌తోపాటు పర్యాటక శాఖ ఎండీ కూడా హాజరవుతారని చెప్పారు. ఈ కార్యక్రమాలకు విచ్చేయాలని ప్రజలందరిని సాదరంగా ఆహ్వానిస్తున్నామని జిల్లా కలెక్టర్ లక్ష్మీ శా తెలిపారు.



# క్రైం కౌంటర్ ప్రకాశం

శనివారం 18 ఏప్రిల్ 2026




క్రైమ్ కౌంటర్ న్యూస్.... మార్కాపురం జిల్లా....మార్కాపురం పట్టణంలోని కలెక్టర్ ఆఫీస్ సమీపంలో పెట్రేగిపోతున్న భూకబ్జా దారులు..
సర్వేనెంబర్ 1 లో పట్టపగలు 240 ప్లాట్లలో రాళ్లు తీసివేసి చదును చేసిన కబ్జా దారులు..20 కోట్లు రూపాయల విలువగల 11 ఎకరాలు భూమిని ఆక్రమించే ప్రయత్నం చేసిన మాయగాళ్లు...నూతన జిల్లా ఏర్పడడంతో భూములకు అమాంతం పెరిగిన రేట్లు..నకిలీ పత్రాలు సృష్టించి భూములను కాజేసే ప్రయత్నం చేసిన భూ కబ్జాదారులు.. ప్లాట్లలో రాళ్లు పీకేయడంతో ప్లాట్లు కొనుగోలు చేసిన బాధితుల ఆందోళన.. భూ బాధితులు అండగా నిలబడ్డ మార్కాపురం నియోజకవర్గ వైఎస్ఆర్సీ ఇన్చార్జి అన్నా రాంబాబు..

## శ్రీశైలంలో భారీగా మద్యం పట్టివేత



క్రైమ్ కౌంటర్ న్యూస్.... బస్సులో మద్యం తెస్తున్న ఐదుగురు మహిళలు అరెస్ట్ ఆత్మకూరుకి చెందిన ఐదు మంది మహిళల వద్ద నుండి 314 క్వార్టర్ బాటిల్స్, 24 లీటర్ల నాటు సారా స్వాధీనం
శ్రీశైలంలో బెగ్గర్స్‌ను, హోటల్‌లో పనిచేసే సిబ్బందిని టార్గెట్ చేసుకొని మద్యం అమ్ముతున్న మహిళలు శ్రీశైలంలో మరుగుదొడ్లు, ఆర్టీసీ బస్టాండ్, సిద్ధి రామప్ప కాంప్లెక్స్ వద్ద మద్యం అమ్ముతున్న మహిళలు...

## అదుపుతప్పి చెట్టును ఢీ కొట్టిన టూ వీలర్



క్రైమ్ కౌంటర్ న్యూస్....మార్కాపురం జిల్లా.. బేస్తవారిపేట మండలం ఒందుట్ల గ్రామ సమీపంలో ప్రమాదంఅదుపుతప్పి చెట్టును ఢీ కొట్టిన టూ వీలర్
ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి మరొకరికి తీవ్ర గాయాలు..

## పెద్దనాగులవరం ముస్లిం, స్మశాన స్థలాన్ని పరిశీలిస్తున్న తహసిల్దార్...



క్రైమ్ కౌంటర్ న్యూస్.... మార్కాపురం జిల్లా.... పెద్దనా గుల వరకు ముస్లిం మైనారిటీ స్మశాన స్థలాన్ని కొంతమంది తమ వర్గానికి , ముస్లిం కమిటీ కి చెందిన వాళ్లు అమ్మడం జరిగిందని, ఫిర్యాదు చేసిన మేరకు తాసిల్దార్ చిరంజీవి, మరియు రెవెన్యూ సిబ్బందితో కలిసి ఆ ప్రదేశాన్ని పరిశీలించడం జరిగింది.....






## అగ్ని మాపక వారోత్సవాలు

క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా ప్రమాదాలను గురించి పట్టణములోని పామూరు రోడ్, కోవూరు రోడ్డు లో ఉన్న బి.ఆర్ ఆక్స్ ఫోర్డ్ స్కూల్ , కేంద్రీయ విద్యాలయం విద్యార్థులకు శుక్లవారం అవగాహన కల్పించారు. అగ్నిమాపక శాఖ కేంద్ర కార్యాలయ అధికారిఎం.చంద్రమౌళిమాట్లాడుతూ అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. కేసరగుంట కాలనీలో గుడిసెల ప్రజలకు అగ్ని ప్రమాదాలు జరగ కుండా నివారణ చర్యలను తెలియజేశారు.ఎక్కడైనా సరే అగ్ని ప్రమాదం జరిగితే వెంటనే అగ్నిమాపక శాఖ వారికి సమాచారంను తెలియజేయాలన్నారు.అగ్నిమాపక శాఖ యొక్క వారోత్సవాల ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ కూతురుకు ఇంటర్ లో "466" మార్క్స్.




క్రైం కౌంటర్ ప్రతినిధి టి నాగ బ్రహ్మం కందుకూరు రూరల్ ,పట్టణంలో చెందిన బి.ఆర్ ఆక్స్ ఫోర్డ్ ఐఐటి, మెడికల్ అకాడమీ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పూర్తి చేసిన షేక్ షాజియా 466/470 మార్కులతో టౌన్ ఫస్ట్ సాధించింది. షాజియా తండ్రి ఆజామ్ వలి కందుకూరు లో వృత్తి రీత్యా ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న ఓ మధ్య తరగతి కుటుంబానికి చెందిన వారు .షాజియా పదవతరగతి కందుకూరు లోని బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదవటం గర్వనీయం.ఈ సందర్భంగా ఆ విద్యార్థిని ని శుక్రవారం ప్రభుత్వ పాఠశాల సిబ్బంది విద్యా సంస్థల యాజమాన్య సిబ్బంది కలిసి ఘనంగా సత్కరించారు. అనంతరం బిఆర్ ఆక్స్ఫర్డ్ యాజమాన్య సిబ్బంది ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికు 10000/- ఆర్థిక సాయం అందించారు.ఈ సందర్భంగా షాజియామాట్లాడుతూచిన్నప్పటి నుంచే తల్లి,దండ్రుల కష్టం చూస్తూ పెరిగానని,కష్టపడి చదివి తన తల్లి,తండ్రులకి, ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని పట్టుదలతో చదివి మంచి మార్కులు సాధించినట్లు పేర్కొంది.తనకు ఇంటర్ లో మంచి మార్కులు రావడానికి కళాశాల ఉపాధ్యాయుల ప్రోత్సాహం, వారు ఇచ్చిన ప్రోద్బలం మరువలేనదని కొనియాడింది. భవిష్యత్తులో ఇంకా బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదిగి తన తల్లి,దండ్రుల కలలను నిజం చేయాలని ఆశాభావం వ్యక్తం చేసింది.ఈ కార్యక్రమంలో బాలికలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ద్వారకా రాణి, ఉపాధ్యాయులు-సుబ్బరత్నం, మురళీకృష్ణ, మహల్యారావు,రోజ్ లీల, గీత, పలువురు ఉపాధ్యాయ సిబ్బంది విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కరరావు, బి.నరేంద్ర బాబు,ప్రిన్సిపాల్ అబ్బూరి వెంకటేశ్వర్లు,పలువురు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొని ఆ విద్యార్థిని ని అభినందించారు.

## 9 గురు పేకాట రాయుళ్ళు అరెస్ట్



క్రైం కౌంటర్ ప్రతినిధి కందుకూరు టౌన్ ,కీసరగుంట కాలనీ యానాది సంఘం ఏరియాలో పొగాకు గోడౌన్ వద్ద పేకాట ఆడుతున్న 9 మంది వ్యక్తులను అరెస్టు చేసామనీ పట్టణ శివ నాగరాజు తెలిపారు. వారి వద్ద నుంచి రూ9330/ నగదు, 9 సెల్ ఫోన్లు , ఐదు బైకులను సీజ్ చేశామని చెప్పారు.

## ఆరోగ్య వైద్య శిబిరాలు



క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు, మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద బజారు కోదండ రామస్వామి గుడి వద్ద ఏరియా హాస్పిటల్ ఆయుర్వేదిక్ డాక్టర్ ఆర్ ఎటిస్ లక్ష్మీ కుమారి ,హోమియోపతి గవర్నమెంట్ డాక్టర్ పి. రత్నావళి సిబ్బందివైద్య శిబిరము హోమియో , ఆయుర్వేదిక్ మందులను అందజేశారు. పరీక్షలను చేసిఆయుర్వేదిక్ మందులు హోమియోపతి మందులను అంద జేశారు .హోమియోపతి వల్ల గానిసైడ్ ఎఫెక్టులు ఏమి రావు అనిదీర్ఘవ్యాధులు హోమియోలో ఉన్నాయని అన్నారు . ఏరియా హాస్పిటల్ లో ప్రతిరోజు అందుబాటులో ఉంటామనిచెప్పారు. మందులను ఉచితంగా అందజేస్తామని తెలిపారు.శిబిరంలో ఆయుర్వేదం డాక్టర్ సిబ్బంది పాల్గొని పేషెంట్లను చూసి మందులను పంపిణీ చేశారు. ఆయుర్వేదం మందుల మీద అవగాహన కల్పించి మంచి మందులు ఉన్నాయనీ తెలిపారు.ప్రతి పేషెంట్ కు గవర్నమెంట్ 30 రోజులు నెలకి అందుబాటులో ఉంటాము అందరూ వచ్చి మందులు ఫ్ర.. పెద్ద బజారు నందు చాలా మంది మందులనుతీసుకొని అవగాహన సదస్సుకు హాజరైనారు.కందుకూరు ఆయుర్వేదిక్ హోమియోపతి మందులు అవగాహన కల్పించి మందులను అంద జేశారు.

## చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో తాడిశెట్టి మురళి కి ఘన సన్మానం.మురళీ మోహన్ ను సత్కరిస్తున్న ఏల్చూరి వెంకటేశ్వర్లు, వెచ్చ కృష్ణమూర్తి..



క్రైమ్ కౌంటర్ న్యూస్... రాష్ట్ర టిడిపి కార్యనిర్వహక కార్యదర్శిగా నియమితులైన తాడిశెట్టి మురళీమోహన్ కు ది ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్, ఈవివి యువ వాహినీల సంయుక్త ఆధ్వర్యంలో ఘన సన్మానం జరిగింది. శుక్రవారం నవభారత్ నగర్ లో జరిగిన కార్యక్రమంలో ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ జిల్లా అధ్యక్షుడు ఏల్చూరి వెంకటేశ్వర్లు, ఈవీవి.యువకళావాహిని అధ్యక్షుడు వెచ్చ కృష్ణమూర్తి తదితరులు తాడిశెట్టి మురళీమోహన్ ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తాడిశెట్టి మురళీమోహన్ మాట్లాడుతూ.. టిడిపి అధిష్టానం తనపై ఉంచిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానన్నారు. ఏల్చూరి వెంకటేశ్వర్లు, వెచ్చ కృష్ణమూర్తి మాట్లాడుతూ..కష్టపడే తత్వం ఉన్న వారికి పదవులు వాటంతటఅవే వస్తాయన్నారు. మురళి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సంబరాసు వాసు, అన్నంరాజు సాయిరాం, కొండబోయిన శ్రీను, కాకుమాను పున్నారావు, పరస కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ ఫోన్ల పంపిణీ కార్యక్రమం



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో శ నియోజకవర్గంలోని ఐదు మండలాల వివో ఏ. లకు స్మార్ట్ ఫోన్ లను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు లాంఛనంగా శుక్ల వారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ , స్వయం సహాయక సంఘాల పనితీరు వేగవంతం కావడానికి, రికార్డుల నిర్వహణ, డిజిటలైజేషన్ ఇత్యాది అంశాలు పారదర్శకంగా, వేగంగా కొనసాగించడానికి ఈ స్మార్ట్ ఫోన్లు ఉపయుప్తంగా ఉంటాయన్నారు. ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందించడంలో వివోఏల పాత్ర ప్రముఖంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలోపలువురు పాల్గొన్నారు.

# అన్న క్యాంటిన్ లో తృప్తిగా భోజనం చేసిన ఎమ్మెల్యే.



**కందుకూరు టౌన్,** ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తన సింప్లిసిటి ని మరోసారి చాటుకున్నారు. ప్రతినిత్యం ప్రజలతో ఉండే ఆయన పేదల వర్గాల ఎమ్మెల్యేగా కందుకూరు నియోజకవర్గంలో ఆయనకు తనదైన ముద్ర ఉంది. పట్టణంలో వివిధ కార్యక్రమాలకు హాజరైన ఆయన శుక్రవారం భోజన సమయానికి అన్న క్యాంటిన్ వద్దకు చేరుకున్నారు. అప్పటికే అక్కడ భోజనం చేస్తున్న పేదవారితో కలిసి తృప్తిగా భోజనం చేసారు. భోజనం అనంతరం అక్కడ నుండి తరువాత కార్యక్రమాలకు బయలుదేరి వెళ్ళారు. సాధారణ పౌరుని వలే అన్న క్యాంటిన్ లో ప్రజలతో మమేకమై కలిసి ఆయన భోజనం చేయడం అక్కడ చూపరులను ఆకట్టుకుంది

## తీవ్ర విషాదం.. బావిలో మునిగిపోయిన బాలుడు.. కాపాడేందుకు వెళ్లి.

**ఏప్రిల్ 17 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** శ్రీకాళహస్తి మండలం అరవ కొత్తూరు గ్రామంలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. ఈత సరదా ఇద్దరి ప్రాణాలను బలి తీసుకుంది. గ్రామానికి చెందిన ఐదో తరగతి విద్యార్థి త్రిశూల్(12) ఈత నేర్చుకునేందుకు స్నేహితులతో కలిసి బావి వద్దకు వెళ్లాడు. ఈత వచ్చిన తన స్నేహితులు బావిలోకి దిగగా.. ఈత రాకుండానే బాలుడు దూకేశాడు. దీంతో వెంటనే మునిగిపోయాడు. అతన్ని కాపాడేందుకు చిన్నారులు ప్రయత్నించగా.. వారి వల్ల కాలేదు. బాలుడు మునిగిపోవడం గమనించిన తరుణ్ రెడ్డి(25) అనే వ్యక్తి కాపాడేందుకు బావిలోకి దిగాడు.అయితే, త్రిశూల్, తరుణ్ రెడ్డి ప్రమాదవశాత్తూ మృతిచెందారు. ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఒంటిపూట బడులు, వేసవి సెలవుల నేపథ్యంలో చిన్నారుల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఎండాకాలం ఈత సరదా కోసం వెళ్లి ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని, పిల్లలపై తల్లిదండ్రులు ఓ కన్నేసి ఉంచాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఒకవేళ పనుల నిమిత్తం బయటకు వెళ్తే ఇంట్లో ఉన్న పెద్దవారికి గానీ లేదా పక్కింటి వారికైనా చిన్నారులను అప్పగించి వెళ్లాలని సూచిస్తున్నారు.



# ఎన్ హెచ్ ఆర్ సి యాంటీ క్రైమ్ యాంటీ బ్యూరో ఆఫ్ పీపుల్



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** నేషనల్ హ్యూమన్ రైట్స్ యాంటీ క్రైమ్ యాంటీ బ్యూరో ఆఫ్ పీపుల్, తెలంగాణ స్టేట్ ఇంచార్జ్ఏం. బేతయ్య ఆధ్వర్యంలో సదస్సు జరిగింది, ఈ సదస్సు లో ఎన్ హెచ్ ఆర్ ఏ సి బి పి ఫాండర్ ఆర్ చెర్మన్, జి డి ఇమనియల్ మాట్లాడుతూ మన సంస్థ ఎందుకు స్థాపించింబడండి ప్రజలకు మన స్వచందా సేవ సమస్త ఎలా ఉపయోగపడుతుంది మన సమస్త చేయవలసిన కారిక్రమాలు ప్రజలకి హ్యూమన్ రైట్స్ మీద అభియోగాలు ప్రజలకి ప్రజలో హ్యూమన్ రైట్స్ ప్రజల్లో ఉన్న కొన్ని కొన్ని హ్యూమన్ రైట్స్ సమస్తలపై అపోగాలు వస్తున్న ఈ అపోగాలు నేషనల్ హ్యూమన్ రైట్స్ యాంటీ క్రైమ్ యాంటీ భూరో ఆప్ పీపుల్, అనే సంస్థ ఈ సంస్థ కంపెనీ యాక్ట్, కంపెనీ ఇద్దరి పై రిజిస్ట్రేషన్ జరుగుతుందన్నారు. ట్రస్ట్ యాక్ట్ ముగ్గురు పై రిజిస్ట్రేషన్ జరుగుతుంది, మన సంస్థ సోసైటీ యక్ట్ పై రిజిస్ట్రేషన్ 7గురు పై రిజిస్ట్రేషన్ జరుగుతుందినీ పేర్కొన్నారు.ప్రజలు తెలుసుకోవలసిన హ్యూమన్ రైట్స్ వీధి విధానాలు ఎలా ఉంటాయి మనకు ఏ విదంగా ఉపయోగపడుతాయనీ తెలిపారు. మన విధి విధానాలనుతెలుసుకొని సెంట్రల్ గవర్నమెంట్ నుశీచ్చి దర్పన్ అండ్ నీతి హాయోగ, అండ్ మాసమే ఉద్యమం రిజిస్ట్రేషన్ జరిగేంద లేదా చూడాలసిన చేరాలనుకున్నా సభ్యులది అన్ని వివరిశీచ్చారు. సంగారెడ్డి జిల్లాలో ఉన్న సభ్యులకు మన సంస్థ ప్రజలకు అధికారులకు వారదిగా నడవాలని పేర్కొన్నారు. అదేవిదంగా ప్రజలకు ఉచిత సలహాలు, సూచనలను ఇవ్వాలని కమిటీ సభ్యులకు తెలియజేశారు. ఈ కారిక్రమశీలో తెలంగాణ స్టేట్ ఇంచార్జ్ బేతయ్య మాట్లాడుతూ సెంట్రల్ గవర్నమెంట్ అందిస్తున్న ప్రజలకు లేబర్ కాడ్, ఈ శ్రమ్ కార్డు వాటి వల్ల ప్రజలకు వచ్చే లాభాలగురంచి తెలియ జేశారు. ఆందోల్ నియోజకవర్గం ఇంచార్జ సాయి బాబా , మనం మన హక్కు లనూ మనం ఎలా వినియోగిశీచు కోవాలనీ సూచించారు. ఈ కారిక్రమశీలో పుల్కల్ మండల్ ప్రెసిడెంట్ శేఖర్, వైస్ ప్రెసిడెంట్ రాములు అనిల్, పెంటయ్య, శ్రీకాంత్. పాల్గొన్నారు.

# ,మాదక ద్రవ్యాల నిర్మూలనే, శాంతి భద్రతల పరిరక్షణ,



**లింగసముద్రం క్రైం కౌంటర్ ప్రతినిధి,** మాదక ద్రవ్యాల నిర్మూలనే, శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ అసాంఘిక కార్యకలాపాల కట్టడి లక్ష్యంగా ప్రకాశం జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు కందుకూరు డిఎస్పి బాలసుబ్రమణ్యం ఆధ్వర్యంలో లింగసముద్రం పోలీస్ స్టేషన్ పరిధిలో పెద్ద పవని గ్రామంలో పరిసర ప్రాంతంలో విస్తృత స్థాయిలో ఆపరేషన్ వజ్రా ప్రహార్ లో భాగంగా కార్డన్ సెర్చ్ ఆపరేషన్ శుక్రవారం నిర్వహించారు. ఈ తనిఖీల్లో గుడ్లూరు సీఐ నరేష్ కుమార్, కందుకూరి సిఐ అన్వర్ బాషా, లింగసముద్రం ఎస్సై రాంబాబు, వివి పాలెం ఎస్ఐ మరిది నాయుడు, కందుకూరు టౌన్ ఎస్ఐ నాగరాజు, కందుకూరు రూరల్ ఎస్సై బాలకృష్ణ మరియు సిబ్బంది 42 మంది సిబ్బంది పాల్గొన్నారు. ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ పరికరాల ద్వారా అనుమానితుల తనిఖీ చేశారు. తనిఖీలలో భాగంగా గంజాయి మరియు ఇతర మాదక ద్రవ్యాల నిల్వ, విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించి ఇళ్లు, దుకాణాలు, గంజాయి కేసుల్లోని పాత ముద్దాయిల ఇళు మరియు ఇతర ప్రదేశాలను సోదాలు చేశారు. సరైన పత్రాలు, నంబర్ ప్లేట్లు లేని 44 మోటార్ సైకిల్, మూడు ఆటోలు మరియు ఒక కారు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. కొందరు వాహన యజమానులకు చలానాలు విధించారు. అలాగే రోడ్డు ప్రమాదాల నివారణ, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, సైబర్ నేరాలు, కొత్త చట్టాలు, మహిళలపై నేరాలు మరియు వాటి శిక్షల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. తదనంతరం “డ్రగ్స్ వద్దు బ్రో” అనే నినాదంతో స్థానిక ప్రజలతో కలిసి గంజాయికి వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. యువత, వ్యాపారులు, కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని “గంజాయిని పారదోలుదాం -- డ్రగ్స్ నిర్మూలనకు కట్టుబడుదాం” అంటూ ప్రతిజ్ఞ చేశారు. కందుకూరు డిఎస్పీ బాలసుబ్రమణ్యం గారు మాట్లాడుతూ గంజాయి మరియు మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తిగత జీవితానికే కాకుండా కుటుంబాలు, సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతుందని, ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉ ండి విద్య, క్రీడలు, ఉపాధి వంటి వాటిపై దృష్టి సారించాలని సూచించారు. డ్రగ్స్ విక్రయం లేదా వినియోగానికి పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని, రోడ్డు భద్రతా నియమాలు తప్పక పాటించాలని సూచించారు.

# హస్తినలో కూటమి మహిళల సందడి

## మహిళా బిల్లుపై చర్చను గ్యాలరీ నుంచి వీక్షించిన నేతలు
## ప్రధాని, అమిత్‌షా, శబరి ప్రసంగాలను ఆలకించిన వైనం
## పార్లమెంటు ప్రాంగణంలో మన కేంద్ర మంత్రులతో భేటీ
## నేడు కూడా పార్లమెంటుకు వెళ్లనున్న మహిళా నేతలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల అమలు కోసం పార్లమెంటులో గురువారం కేంద్రం బిల్లు ప్రవేశపెట్టిన నేపథ్యంలో ఢిల్లీలో కూటమి మహిళా నేతలు సందడి చేశారు. గ్యాలరీలో కూర్చుని ఉదయం నుంచి సాయంత్రం వరకు లోక్‌సభలో జరిగిన చర్చను ప్రత్యక్షంగా తిలకించారు. ప్రధాని మోదీ, అమిత్‌షా, బైరెడ్డి శబరి తదితరుల ప్రసంగాలను ఆలకించారు. వీరిలో రాష్ట్ర మంత్రులు వంగలపూడి అనిత, గుమ్మడి సంధ్యారాణి, ఎస్.సవిత, మండలి డిప్యూటీ చైర్మన్ జకియా ఖానం, మండలిలో చీఫ్ విప్ పంచుమర్తి అనూరాధ, శాసనసభలో విప్‌లు మాధవి, తంగిరాల సౌమ్య, జగదీశ్వరి, ఎమ్మెల్సీలు కావలి గ్రీష్మ, కర్రి పద్మశ్రీ, పోతుల సునీత, ఎమ్మెల్యేలు శ్రావణి, విజయశ్రీ, భూమా అఖిలప్రియ, లోకం నాగమాధవి, పరిటాల సునీత, మిరియాల శిరీషాదేవి, సత్యప్రభ, కార్పొరేషన్ల చైర్‌పర్సన్లు సావిత్రి, పీతల సుజాత, ఉండవల్లి శ్రీదేవి, రాయపాటి శైలజ, తేజస్వి, స్వప్న, కమ్మరి పార్వతి, మన్నూరు సుగుణమ్మ, పాలవలస యశస్వి, కతారి హేమలత తదితరులు ఉన్నారు. మహిళా రిజర్వేషన్లకు మద్దతుగా భారీగా కూటమి నేతలు తరలిరావడం చూసి పలు పార్టీల ఎంపీలు ఆశ్చర్యపోయారు. మహిళానేతలు, కూటమి ఎంపీలతో పార్లమెంటు ప్రాంగణమంతా సందడిగా మారింది. ఈ సందర్భంగా తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, తెలంగాణ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్‌తో కూటమి మహిళా నేతలు సమావేశమయ్యారు. నేడు కూడా వారు పార్లమెంటుకు హాజరవుతారు.

ఆస్తిలో సమాన హక్కు టీడీపీ చలవే: అనిత

మహిళా రిజర్వేషన్లపై పలువురు నేతలు మీడియాతో మాట్లాడారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించింది టీడీపీయేనని హోం మంత్రి అనిత గుర్తుచేశారు. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పించిన ఘనత కూడా తమ పార్టీదేనన్నారు. చట్టసభల్లో వారికి 33శాతం రిజర్వేషన్ కోసం 1996 నుంచి టీడీపీ పోరాడుతోందని తెలిపారు. మహిళలకు ఆర్థిక భరోసా కోసం డ్వాక్రా సంఘా లు తీసుకొచ్చిందని.. మొదటి మహిళా విశ్వవిద్యాలయాన్ని టీడీపీయే నెలకొల్పిందని వివరించారు. మంత్రి గుమ్మి డి సంధ్యారాణి మాట్లాడుతూ.. మహిళా బిల్లు ఆమోదంతో రాబోయే రోజుల్లో ఏపీ అసెంబ్లీలో 100 మంది వరకు మహిళా ప్రతినిధులు ఉంటారని అన్నారు. చట్టసభల్లో 33 వాటా రావడం వల్ల ఆకాశంలో సగం, ఓటర్లలో సగం అయిన మహిళల సాధికారత దిశగా అడుగులు పడుతాయని మంత్రి సవిత తెలిపారు. అన్ని




రంగాల్లో మహిళలు ముందున్నారంటే దానికి కారణం నాడు ఎన్టీఆర్, నేడు చంద్రబాబు తీసుకున్న చర్యల ఫలితమేనని చెప్పారు. వారిద్దరూ మహిళా పక్షపాతులని.. మహిళా సాధికారత కోసం తల్లికి వందనం, ఉచిత బస్సు ప్రయాణం, వివిధ ప్రభుత్వ పథకాల్లో కూటమి ప్రభుత్వం మహిళలకు ప్రాధాన్యం ఇస్తోందని గ్రీనింగ్–బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ ఎం.సుగుణ అన్నారు. 33 శాతం వాటాతో కేవలం మహిళా ప్రతినిధుల సంఖ్య మాత్రమే పెరగదని, మహిళలకు సమానత్వం, సాధికారత కల్పించే దిశగా వేస్తున్న ముందడుగు అని చిత్తూరు అర్బన్ డెవల్‌పమెంట్ చైర్‌పర్సన్ కతారి హేమలత చెప్పారు. మహిళా రిజర్వేషన్ల కల్పనతో ప్రపంచంలోనే భారత్ సూపర్‌పవర్‌గా మారుతుందని రజక కార్పొరేషన్ చైర్‌పర్సన్ సావిత్రి అన్నారు.

మహిళల భాగస్వామ్యం ఓ సామాజిక విప్లవం

“దేశ రాజకీయ యవనికపై మహిళల భాగస్వామ్యం కేవలం ప్రాతినిధ్యం మాత్రమే కాదు.. అది ఒక సామాజిక విప్లవం. జనసేనాని పవన్ కల్యాణ్ 2019 మేనిఫెస్టోలోనే మహిళలకు రాజకీయాల్లో సముచిత స్థానం కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. మహిళలు చట్టసభల్లో ఉంటేనే ప్రజాస్వామ్యం పరిపూర్ణమవుతుందన్నది పవన్ బలమైన ఆకాంక్ష. డీలిమిటేషన్‌లో ప్రధాని మోదీ నాయకత్వంలో ఏ రాష్ట్రానికీ సీట్ల సంఖ్య తగ్గదు. లోక్‌సభ స్థానాలను పెంచడం ద్వారా సమతుల్యత పాటిస్తున్నారు. 2029 నాటికి చట్టసభల్లో మహిళలు మూడోవంతు ప్రతినిధులుగా ఉండటం ద్వారా దేశ గమనమే మారుతుంది. భారత్ మరింత శక్తివంతంగా అవుతుంది. జనసేన పార్టీ తరఫున బిల్లుకు పూర్తి మద్దతు ప్రకటిస్తున్నాం.”

క్రైం కౌంటర్ విజయవాడ

# కేంద్ర క్యాబినెట్ అత్యవసర భేటీ.. ఎందుకంటే..



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఢిల్లీ వేదికగా రేపు(శనివారం) జరగనున్న కేంద్ర కేబినెట్ అత్యవసర భేటీ యావత్ దేశాన్ని ఆకర్షిస్తోంది. ముఖ్యంగా అంతర్జాతీయ పరిణామాలు, దేశీయ ఆర్థిక సంస్కరణల నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీసుకోబోయే నిర్ణయాలపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.కేబినెట్ అజెండా..గోప్యత వెనుక కీలక అంశాలు..

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన రేపు(శనివారం) ఉదయం 11:30 గంటలకు కేంద్ర మంత్రిమండలి సమావేశం కానుంది. ఈసారి ప్రత్యేక పరిస్థితుల మధ్య శనివారం జరగనుండటం, అది కూడా 'అత్యవసర' భేటీ కావడంతో రాజకీయ వర్గాల్లో ఆసక్తి పెరిగింది. ప్రభుత్వం అధికారికంగా అజెండాను వెల్లడించనప్పటికీ, విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం ఈ అంశాలపై చర్చ జరిగే అవకాశం ఉంది. ఇరాన్ తన అధీనంలోని హోర్ముజ్ జలసంధిని తిరిగి తెరిచిన నేపథ్యంలో, ప్రపంచ ఇంధన మార్కెట్లో మార్పులు వచ్చే అవకాశం ఉంది. చమురు సరఫరా పునరుద్ధరణ నేపథ్యంలో భారత్ వంటి దిగుమతి చేసుకునే దేశాలకు కలిగే ఆర్థిక వెసులుబాటుపై చర్చించనున్నారు.

వ్యూహాత్మక నిర్ణయాలు..

పశ్చిమాసియాలో మారుతున్న భౌగోళిక రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా భారత విదేశాంగ, వాణిజ్య విధానాలపై నిర్ణయాలు తీసుకునే ఛాన్స్ ఉంది. పారిశ్రామిక వృద్ధిని వేగవంతం చేసేందుకు, విదేశీ పెట్టుబడులను ఆకర్షించేందుకు కొన్ని కీలకమైన ఆర్థిక సంస్కరణల పై కేంద్రం నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. దీనివల్ల స్టాక్ మార్కెట్, పారిశ్రామిక వర్గాలు ఈ భేటీ ఫలితాల కోసం వేచి చూస్తున్నాయి.

కీలక బిల్లులు, ఆర్డినెన్స్‌లు

రాబోయే పార్లమెంట్ సమావేశాలను దృష్టిలో ఉంచుకుని లేదా అత్యవసరంగా అమలు చేయాల్సిన కొన్ని కీలక బిల్లులకు కేబినెట్ ఆమోదం తెలిపే అవకాశం ఉంది. గతంలో ఇలాంటి అత్యవసర భేటీల్లోనే ప్రభుత్వం ఆర్టికల్ 370 రద్దు వంటి సంచలన నిర్ణయాలకు పునాది వేసిన విషయాన్ని రాజకీయ విశ్లేషకులు గుర్తు చేస్తున్నారు. భారతదేశ ఆర్థిక స్థితిగతులను, అంతర్జాతీయ సంబంధాలను ప్రభావితం చేసే నిర్ణయాలు రేపటి సమావేశంలో చర్చకు వచ్చే అవకాశం ఉండటంతో, దేశవ్యాప్తంగా అందరి చూపు ఢిల్లీ వైపే ఉంది. శనివారం మధ్యాహ్నం లోపు ఈ భేటీకి సంబంధించిన అధికారిక వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

మహిళా రిజర్వేషన్ బిల్లుపై చర్చకు ఛాన్స్..

మహిళా రిజర్వేషన్ బిల్లులో ముడిపడిన మూడు బిల్లులపై సుదీర్ఘ చర్చ అనంతరం శుక్రవారం సాయంత్రం ఓటింగ్ జరిగిన విషయం తెలిసిందే. 131వ రాజ్యాంగ సవరణ, డీలిమిటేషన్, కేంద్ర పాలిత ప్రాంతాల చట్ట సవరణ బిల్లులపై ఈ ఓటింగ్ జరిగింది. ఉత్కంఠ భరితంగా జరిగిన ఓటింగ్‌లో 131వ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోయింది. అయితే రేపు జరిగే కేబినెట్ సమావేశంలో దీనిపై చర్చించే అవకాశాలు ఉన్నాయి.

# బిల్లు గట్టెక్కితే ఆశావహులకు పండగే

### భారీగా పెరగనున్న అసెంబ్లీ స్థానాలు
### కొత్తగా 88 శాసనసభ నియోజకవర్గాలు
### మొత్తంగా మూడో వంతు మహిళలకు
### పెరిగేవన్నీ మహిళామణులకు 'ప్రత్యేకం'



**ఏప్రిల్ 17 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** అనుకున్నది అనుకున్నట్లుగా జరిగితే, నియోజకవర్గాల పునర్ విభజనతో కూడిన మహిళా కోటా బిల్లు పార్లమెంటులో గట్టెక్కితే... 'అధ్యక్షా' అని పిలవాలనుకునే ఆశావహులకు పండగే! అసెంబ్లీలో మహిళామణుల వెలుగుల జిలుగులే! తాజా బిల్లు ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో లోక్‌సభ స్థానాలు 50 శాతం పెరిగి... 25 నుంచి 38కి చేరుకుంటాయని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా స్పష్టం చేశారు. అదే క్రమంలో... అసెంబ్లీ స్థానాలూ 50 శాతం పెరగనున్నాయి. అంటే, కొత్తగా 88 అసెంబ్లీ నియోజకవర్గాలు ఏర్పడతాయి. ప్రస్తుతమున్న అసెంబ్లీ స్థానాల సంఖ్య 175 నుంచి 263కు చేరుకోనుంది. రాష్ట్ర విభజన చట్టంలో ఏపీలో మొత్తం అసెంబ్లీ స్థానాలను 225కు పెంచుతామని హామీ ఇచ్చారు. దీంతో పోల్చితే ఇప్పుడు మరిన్ని పెరగనున్నాయి. మొత్తం 263 స్థానాల్లో 33 శాతం... అంటే 88 సీట్లు మహిళలకే వెళ్లనున్నాయి. పునర్విభజన అనంతరం 13 అసెంబ్లీ సీట్లతో నెల్లూరు జిల్లా టాప్‌లో నిలవనుంది. ఇక 12 సీట్లతో 5 జిల్లాలు రెండోస్థానంలో ఉండనున్నాయి. అతి తక్కువగాపోలవరం జిల్లాలో రెండు స్థానాలు మాత్రమే ఉంటాయి. అందులో ఒకటి మహిళలకు కేటాయిస్తారు. ఆ తర్వాత అల్లూరి జిల్లాలో 3 సీట్లు ఉండనున్నాయి. అందులోనూ మహిళల కోటా కింద ఒక సీటు ఉంటుందని స్పష్టత వచ్చింది.

2016, 2017లోనే అసెంబ్లీ తీర్మానాలు

మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించాలనే డిమాండ్ ఇప్పటిది కాదు. దీనిపై ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ 2016లోనే ఏకగ్రీవ తీర్మానం చేసింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని 2016 మార్చి 8న ఏపీ అసెంబ్లీలో, పార్లమెంటులో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు తీర్మానం ప్రవేశపెట్టగా సభ ఏకగ్రీవంగా దాన్ని ఆమోదించి పార్లమెంటుకు పంపింది. ఆ తర్వాత 2017లోనూ మరోసారి మహిళా రిజర్వేషన్‌పై ఏపీ అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం చేసింది. 2017 నవంబరు 30న 'మహిళా సాధికారత, బాలల హక్కుల పరిరక్షణ.. అమరావతి డిక్లరేషన్ పాత్ర' అనే అంశంపై సభలో చర్చ జరుగుతున్న సమయంలో చంద్రబాబు ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. అప్పుడు కూడా సభ ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించింది. టీడీపీ తొలి నుంచి మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ వచ్చింది. ఎన్టీఆర్ హయాంలోనే స్థానిక సంస్థల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించారు. అదే స్ఫూర్తితో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో, విద్యాసంస్థల ప్రవేశాల్లోనూ మహిళలకు 33.33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ నిర్ణయం తీసుకున్నారు.

# రెడీమిక్స్ ట్యాంకర్‌ను ఢీకొట్టిన మినీ ట్రక్కు



### తెల్లవారుజామున ప్రమాదం.. రెప్పపాటులో ఘోరం
### 8 మంది దుర్మరణం.. 14 మందికి గాయాలు
### ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు మృతి
### కర్నూలు జిల్లా మంత్రాలయం మండలంలో ప్రమాదం
### రాఘవేంద్రస్వామి దర్శనానికి వెళ్తుండగా దుర్ఘటన
### మృతులంతా కర్ణాటకలోని చిక్‌మంగళూరు వాసులే

**కర్నూలు/మంత్రాలయం, న్యూఢిల్లీ, ఏప్రిల్ 17:** వారంతా కర్ణాటకలోని చిక్‌మంగళూరు జిల్లాకు చెందిన వారు. కర్నూలు జిల్లా మంత్రాలయం రాఘవేంద్రస్వామి దర్శనం కోసం 22 మంది బుధవారం సాయంత్రం మినీ ట్రక్‌లో అక్కడి నుంచి బయల్దేరారు. గురువారం తెల్లవారుజామున మంత్రాలయం సమీపానికి వచ్చేశారు. మరో 15 నిమిషాల్లో గమ్యస్థానం చేరుకుంటారనగా... ఘోరం జరిగిపోయింది. మంత్రాలయం మండలం చిలకలడోన వద్ద వారు ప్రయాణిస్తున్న వాహనం... ఎదురుగా వస్తున్న రెడీమిక్స్ ట్యాంకర్ ఢీకొట్టింది. ఈ ఘటనలో ఎనిమిది మంది మృతిచెందారు. మరో 14 మంది తీవ్రంగా గాయపడ్డారు. వారిని ఎమ్మిగనూరు ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లారు. మెరుగైన వైద్యం కోసం అక్కడి నుంచి కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు తరలించారు. తెల్లవారుజామున గాఢనిద్రలోకి జారుకునే సమయంలో ఈ ప్రమాదం జరిగింది. నిద్రమత్తే ప్రమాదానికి కారణమని ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. ఎడమ వైపున మంత్రాలయానికి వెళ్తున్న మినీ ట్రక్కు... ఎదురుగా వస్తున్న రెడీమిక్స్ ట్యాంకర్‌ను ఢీకొనడంతో ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు.

రాఘవేంద్ర స్వామి దర్శనానికి వెళ్తుండగా.. కర్ణాటకలోని చిక్‌మంగళూరు జిల్లాకు చెందిన 22 మంది బుధవారం సాయంత్రం ఉడ్డేవ గ్రామం నుంచి మినీ ట్రక్‌లో బయలుదేరారు. వారంతా మినీ ట్రక్ యజమాని, డ్రైవర్ ఎస్కే సునీల్ కుటుంబ సభ్యులు, బంధువులు, బాగా తెలిసినవారు. గురువారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో చిలకలడోన గ్రామం దాటగానే వారు ప్రయాణిస్తున్న మినీ ట్రక్.. ఎదురుగా వస్తున్న కాంక్రీట్ రెడీమిక్స్ ట్యాంకర్‌ను ఢీకొట్టింది. దీంతో మినీ ట్రక్కు పల్టీలు కొట్టింది. అందులో ఉన్నవారు రోడ్డుపై చెల్లాచెదురుగా పడిపోయారు. అదేదారిలో మంత్రాలయం వెళ్తున్న ఓ భక్తుడు ఈ ప్రమాదాన్ని చూసి 100కు కాల్ చేశారు. దీంతో మంత్రాలయం పోలీసులు అక్కడకు చేరుకుని క్షతగాత్రులను ఎమ్మిగనూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతుల్లో మినీ ట్రక్ యజమాని, డ్రైవర్ ఎస్కే సునీల్ (40), మీనాక్షి (50), లోలాక్షి (50), పుట్టమ్మ (63), నిషిత (3) ఐదుగురు ఘటనా స్థలంలోనే మృతిచెందగా.. కుమార్ (60), దీపికవీణ (35), జయమ్మ (60) ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆస్పత్రితో ప్రాణాలు విడిచారు. గాయాలైన 14 మందిలో శుభ, తేజస్విని పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. మృతుల్లో ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు ఉన్నారు.

ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

కర్నూలు జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదం పట్ల ప్రధాని మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

# రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ పంట..

### పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీషా ఐఏఎస్..



**ఎన్టీఆర్ జిల్లా,నందిగామ,ఏప్రిల్ 17(క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్ సల్మాన్):** జిల్లా కలెక్టర్ లక్ష్మీశ ఐఏఎస్ శుక్రవారం నాడు నందిగామ మండలం కంచేల గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ పంట పొలాలను పరిశీలించారు.కంచేల గ్రామంలోని రైతు సిచ్ వి.ఎన్. మహేంద్ర పొలంలో మామిడి తోటలో ప్రకృతి వ్యవసాయానికి ఉపయోగించే జీవ ఉత్ప్రేరకాలు అయిన ద్రవ జీవామృతం, కీటకనాశిని, దశపర్ణి కషాయాల తయారీలో పాల్గొన్నారు.అలాగే ప్రీ-మాన్సూన్ డ్రై సోయింగ్ (పీఎండీఎస్)లో పాల్గొని విత్తన గుళికల తయారీని పరిశీలించారు. విత్తనాలు గుళికలుగా చేసి భూమిలో వేయడం వల్ల 6 నెలల వరకు విత్తనాలకు ఎలాంటి నష్టం కలగకుండా ఉండి, కొద్దిపాటి వర్షపాతం పడిన వెంటనే మొలకెత్తుతాయని తెలుసుకుని ప్రకృతి వ్యవసాయ పద్ధతులను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ఇన్‌చార్జ్ వి. నాగ ప్రమీల రాణి , ఇతర ప్రకృతి వ్యవసాయ సిబ్బంది,నందిగామ డివిజన్ ఏ డి ఏ ఐకే శ్రీనివాస్ , అగ్రికల్చర్ అధికారులు, ఎం ఆర్ ఓ , ఆర్డీఓ , డీడీఓ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పీఎం రాహత్'తో రోడ్డు ప్రమాద మరణాలకు చెక్

### గాయపడిన ఎవరికైనా రూ.1.5లక్షల ఉచిత వైద్యం
### ఆపై ఎంతైనా ఎన్టీఆర్ ట్రస్టు భరిస్తుంది: మంత్రి సత్యకుమార్



**అమరావతి, ఏప్రిల్ 16 క్రైమ్ కౌంటర్ న్యూస్):** రోడ్డు ప్రమాదాల కట్టడికి ఆయా ప్రభుత్వ శాఖలు, పౌరులు సమష్టిగా కృషి చేయాలని ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ పిలుపునిచ్చారు. విజయవాడ ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీలో గురువారం 'పీఎం రాహత్' పథకం అమలుపై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 'ప్రభుత్వ శాఖల్లో ముఖ్యంగా రవాణా, పోలీసు శాఖలు రోడ్డు ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్తలు చేపట్టాలి. రోడ్డు ప్రమాద బాధితులకు పీఎం రాహత్ రిలీఫ్ ఇస్తుంది. ప్రమాదం జరిగిన గంటలోగా రూ.1.5 లక్షల విలువైన వైద్యాన్ని అందరికీ వర్తింపజేస్తాం. అర్హత కలిగిన వారిలో ఎవరికైనా రూ.1.5 లక్షల సరిపోకుంటే, మిగిలిన మొత్తాన్ని ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు కింద భరిస్తాం. చిత్తూరు జిల్లాలో తాజాగా నమోదైన కేసుతో కలిపి ఇప్పటివ వరకూ ఈ పథకం కింద 56 కేసులు నమోదయ్యాయి. రోడ్డు ప్రమాదాల సమాచారం ఇచ్చిన వారికి రూ.5 వేలు ఇస్తుండగా, ఈ మొత్తాన్ని కేంద్రం రూ.25 వేలకు పెంచింది. వీరికి పోలీసుల వైపు నుంచి ఎటువంటి సమస్యలూ ఉండవు. రాష్ట్రంలోని 656 ప్రభుత్వ, ప్రయివేటు ఆస్పత్రుల్లో పీఎం రాహత్ కింద సేవలు అందుబాటులో ఉన్నాయి' అని తెలిపారు. సమావేశంలో ఆరోగ్యశాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకులు సాధించాలి

ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీలో ఏర్పాటుచేసిన డీసీజీ మానిటరింగ్ కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. ఎన్ఐఆర్ఎఫ్ (ది నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్) ర్యాంకుల సాధన కోసం ప్రభుత్వ వైద్య కళాశాలలు కృషి చేయాలని ఆయన అన్నారు. క్రీడల అభివృద్ధి పనులకు ఆంధ్ర, కాకినాడ వైద్య కళాశాలల ప్రిన్సిపాళ్లు డాక్టర్ సంధ్యారాణి, డాక్టర్ విష్ణువర్ధన్‌లకు రూ.10 లక్షల చొప్పున చెక్‌లను మంత్రి అందించారు.

డిమాండ్ ఆధారంగా నర్సింగ్ కాలేజీలు రాష్ట్రంలో ఇబ్బడిముబ్బడిగా నర్సింగ్ విద్యా సంస్థల ఏర్పాటు నేపథ్యంలో ఇకపై డిమాండ్ ఆధారంగానే నర్సింగ్ కాలేజీల ఏర్పాటుకు అనుమతిస్తామని మంత్రి సత్యకుమార్ వెల్లడించారు. గురువారం సచివాలయంలో నర్సింగ్ విద్యపై ఆయన సమీక్షించారు.

క్రైం కౌంటర్
సినిమా

శనివారం 18 ఏప్రిల్ 2026



## ఎం.ఎస్ కష్టాలు తెలిస్తే కన్నీళ్లు ఆగవు

మైలవరపు సూర్యనారాయణ, సినీ ప్రపంచానికి ఎం.ఎస్. నారాయణగా సుపరిచితులు ఆయన. తెలుగు సినిమాల్లో కమెడియన్ గా తిరుగులేని క్రేజ్ సొంతం చేసుకున్నారు. తనదైన కామెడీతో నవ్వులు పూయించారు ఎం.ఎస్. నారాయణ. 1947 ఏప్రిల్ 16న పశ్చిమగోదావరి జిల్లా నిడమర్రులో జన్మించారు. వీరిది మైలవరపు బాపిరాజు, వెంకటసుబ్బమ్మ దంపతుల మధ్యతరగతి రైతు కుటుంబం. పది మంది పిల్లలతో కూడిన పెద్ద కుటుంబం కావడం, ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్తంగా ఉండటంతో నిత్యం కష్టాలు, కన్నీళ్లతోనే జీవితం సాగింది. రోజూ ఎవరో ఒకరు పస్తు ఉండాల్సిన పరిస్థితులుండేవి.. చిన్ననాటి నుంచి చదువుపై ఎం.ఎస్. నారాయణకు మక్కువ ఎక్కువ. కుటుంబం మొత్తం పొలం పనులకు వెళ్తే, ఆయన మాత్రం బడికి వెళ్లేవారు. తండ్రికి తెలియకుండా బడికి వెళ్ళడం, అది తెలుసుకున్న తండ్రి బడిలోనుంచి ఈడ్చుకొచ్చి పొలంలో పడేయడం తరచుగా జరిగేది. పొలం పని ఎగ్గొట్టడానికే బడికి వెళ్తున్నాడని తండ్రి భావించేవారు. కానీ ఎం.ఎస్. నారాయణ ఆశయం వేరు. తన ఇంట్లో ఎవరూ ఎప్పుడూ పస్తు ఉండకూడదంటే చదువే మార్గమని బలంగా నమ్మారు. కన్నీళ్లతో తన తండ్రి కాళ్ళు కడిగి చదువుకోవాలనే తన ఆశయాన్ని వ్యక్తపరచగా, కదిలిపోయిన ఆ తండ్రి మరుసటి రోజు నుంచి దగ్గరుండి బడికి తీసుకెళ్లారు.

కాలేజీ రోజుల్లో ఆయన ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నా, తన కుటుంబం, చదువు కోసం వాటన్నింటినీ పంటిబిగువున భరించారు. నటుడు, కమెడియన్‌గా గుర్తింపు పొందే ముందు ఎం.ఎస్. నారాయణ గొప్ప రచయిత, తెలుగు ఉపాధ్యాయుడు. తెలుగు భాష పట్ల ఆయనకున్న గౌరవం, సాహిత్యం పట్ల అభిమానం ఆయన్ను ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లాయి. భీమవరంలో తెలుగు ఉపాధ్యాయునిగా పనిచేసే రోజుల్లోనే సినిమా రంగంలోకి అడుగుపెట్టాలని కలలు కన్నారు. ప్రతి శనివారం మద్రాసుకు బయలుదేరి, ఆదివారం అంతా సినిమా ప్రయత్నాలు చేసి, అదే రోజు రాత్రి రైలెక్కి సోమవారం ఉదయంకల్లా తిరిగి వచ్చి పాఠాలు చెప్పేవారు. పేదరికంతో పోరాడి అలసిపోయి ఒక దశలో సినిమాలే వద్దనుకున్నారు. కానీ తనలోని కళాపిపాసి ఆయన్ను నిద్రపోనివ్వలేదు. మళ్లీ ప్రయత్నాలు మొదలుపెట్టి దాదాపు ఎనిమిది సంవత్సరాల పాటు అవిశ్రాంతంగా కష్టపడ్డారు. పేపర్ ప్రకటన చూసి చెన్నై బయలుదేరారు. ఆరు రోజులు మద్రాసులో ఉంటే తన కడుపు నిండా తిన్నది కేవలం రెండు రోజులే. అయినా సరే పట్టు సడలలేదు, ఆశయం పక్కన పెట్టలేదు. ఈ ప్రయత్నాలలో రవిరాజా పినిశెట్టి, పరుచూరి బ్రదర్స్, కె. రాఘవేంద్రరావు లాంటి దర్శకుల పరిచయాలు ఆయన సినీ జీవితానికి పునాది వేశాయి. పరుచూరి గోపాలకృష్ణ గారు ఎం.ఎస్.లోని ప్రతిభను గుర్తించి అనేకమందికి రికమెండ్ చేసేవారు. కళాప్రపూర్ణ అనే అమ్మాయిని ప్రేమించిన విషయాన్ని మొదట గోపాలకృష్ణ గారిక్కే ఎం.ఎస్. నారాయణ తెలిపారు. ఆయనే దగ్గరుండి వీరి వివాహం జరిపించారు. పేకాట పాపారావు వంటి చిత్రాలకు కథా సహకారం అందించారు. దర్శకులు రవిరాజా పినిశెట్టి దగ్గర పనిచేసే రోజుల్లో యం. ధర్మరాజు వీ.ూ. సినిమాలో చిన్న పాత్ర, ఆ తర్వాత పెదరాయుడు సినిమాలో మరో చిన్న పాత్ర చేశారు. అవి నచ్చి రవిరాజా పినిశెట్టి గారు రుక్మిణి సినిమాలో పూర్తిస్థాయి కమెడియన్‌గా అవకాశం ఇచ్చారు. ఆయనకు విస్తృత గుర్తింపు తీసుకొచ్చిన చిత్రం మా నాన్నకు పెళ్లి. అందులో ఆయన తాగుబోతు పాత్రలో నటించారు. ఆ తర్వాత అలాంటి పాత్రలే చాలా వచ్చాయి. అక్కడి నుంచి వెనుదిరిగి చూసుకోలేదు. కేవలం పదిహేనేళ్ల వ్యవధిలో దాదాపు 700 చిత్రాలకు పైగా నటించి అరుదైన రికార్డు సృష్టించారు. దూకుడు సినిమాకు నంది అవార్డు అందుకున్నారు. నటనతో పాటు కొడుకు, భజంత్రీలు చిత్రాలకు దర్శకత్వం వహించారు. ఎక్కడో నిరుపేద కుటుంబంలో పుట్టి, చదువుకోవడానికి పోరాడి, సినిమా రంగంలో అపారమైన కృషి చేసి, తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరుచుకున్న ఎం.ఎస్. నారాయణ ఎంతోమందికి ఆదర్శం. అనారోగ్య కారణాలతో 2015 జనవరి 23న హైదరాబాద్‌లో ఆయన కన్నుమూశారు.



## పండుతోపాటు గింజలను కూడా తినేస్తున్నారా?.

పుచ్చకాయ తినేటప్పుడు చాలామంది గింజలను వేరు చేసి పారేస్తుంటారు. కానీ ఈ చిన్న గింజలు పోషకాల గని అని మీకు తెలుసా? పుచ్చకాయ గింజలను నమిలి తినడం వల్ల శరీరానికి కలిగే అద్భుత ప్రయోజనాల గురించి డైటీషియన్ రంజనా సింగ్ అందిస్తున్న ఆసక్తికర వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.

పోషకాల నిధి.. డైటీషియన్ రంజనా సింగ్ ప్రకారం, పుచ్చకాయ గింజల్లో ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు, మెగ్నీషియం, ఐరన్ జింక్ వంటి ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి తక్షణ శక్తిని అందించడమే కాకుండా, కండరాల బలోపేతానికి రోగనిరోధక శక్తిని పెంచడానికి ఎంతో తోడ్పడతాయి. అయితే ఈ పోషకాలను శరీరం సరిగ్గా గ్రహించాలంటే గింజలను నమిలి తినడం చాలా ముఖ్యం. గింజలను నమలకుండా నేరుగా మింగేయడం వల్ల వాటిలోని పూర్తి ప్రయోజనాలను మనం పొందలేము. అంతేకాకుండా, వీటిలో ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరిచి మలబద్ధకం వంటి సమస్యలను దూరం చేస్తుంది.

ఎలా తీసుకోవాలి? నిపుణుల సూచనలు పుచ్చకాయ గింజలను నేరుగా పండుతో పాటు నమిలి తినవచ్చు లేదా వాటిని సేకరించి ఎండబెట్టి, దోరగా వేయించుకుని చిరుతిండిగా కూడా తీసుకోవచ్చు. వేయించిన గింజలు రుచిగా ఉండటమే కాకుండా సులభంగా జీర్ణమవుతాయి. అయితే ఏ వస్తువైనా మితంగా తీసుకుంటేనే ఆరోగ్యం. పుచ్చకాయ గింజలను కూడా మోతాదుకు మించి తీసుకోకూడదు. సాధారణ ఆరోగ్యవంతులకు ఇవి ఎంతో మేలు చేసినప్పటికీ, వీటిని తీసుకునేటప్పుడు కొన్ని జాగ్రత్తలు పాటించడం అవసరమని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ఎవరు జాగ్రత్తగా ఉండాలి? పుచ్చకాయ గింజలు సురక్షితమైనవే అయినప్పటికీ, జీర్ణ సంబంధిత సమస్యలు అంటే గ్యాస్, ఎసిడిటీ లేదా అజీర్తితో బాధపడేవారు వీటిని అధికంగా తీసుకోకూడదు. గింజలు కడుపులో భారంగా అనిపించేలా చేసే అవకాశం ఉంది. చిన్న పిల్లలు వృద్ధులు వీటిని నమలకుండా మింగడం వల్ల జీర్ణ సమస్యలు



తలెత్తవచ్చు. అలాగే కిడ్నీలో రాళ్లు లేదా మినరల్స్ అసమతుల్యత ఉన్నవారు తమ ఆహారంలో వీటిని చేర్చుకునే ముందు ఖచ్చితంగా వైద్యుడిని సంప్రదించాలి. ఈ చిన్న జాగ్రత్తలు పాటిస్తూ పుచ్చకాయ గింజలను మీ ఆహారంలో భాగం చేసుకుంటే, వేసవిలో ఆరోగ్యంగా ఉండటమే కాకుండా శరీరానికి అవసరమైన ఖనిజాలను సహజంగానే పొందవచ్చు. గమనిక: ఈ సమాచారం కేవలం మీ అవగాహన కోసం నిపుణుల అభిప్రాయాల ఆధారంగా అందించబడింది. మీ ఆహారపు అలవాట్లలో ఏవైనా పెద్ద మార్పులు చేసే ముందు లేదా ఆరోగ్య సమస్యలు ఉన్నప్పుడు వైద్యుడిని లేదా డైటీషియన్‌ను సంప్రదించడం శ్రేయస్కరం. ఏదైనా ఇంటి చిట్కాలు పాటించే ముందు వైద్య సలహా తప్పనిసరి.

## మామిడి టెంకలతో ఎన్ని లాభాలో.. ఆ సమస్యకు రామబాణం



మామిడి పండు తిన్న తర్వాత గింజను మాత్రం నిస్సందేహంగా పారేస్తారు. అయితే, మీరు పారేసే ఆ గింజలో పండు కంటే తక్కువ కాకుండా అనేక విటమిన్లు, ఖనిజాలు యాంటీ ఆక్సిడెంట్లు ఉన్నాయని మీకు తెలుసా? మామిడి గింజ (ఖవతీఅవశ్రీ) ఆరోగ్యానికి, చర్మానికి జుట్టుకు ఎంత మేలు చేస్తుందో తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. దీనిని పొడి రూపంలో లేదా వెన్న (దీబ్వతీ) రూపంలో ఎలా ఉపయోగించవచ్చో ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం.

జుట్టు, చర్మ సౌందర్యానికి దివ్యౌషధం వేసవిలో చుండ్రు సమస్య చాలా మందిని వేధిస్తుంది. మామిడి గింజల నుండి తీసిన వెన్నను తలకు పట్టించడం వల్ల తలలో తేమ పెరిగి చుండ్రు తగ్గుతుంది. ఇది జుట్టుకు సహజమైన మెరుపును ఇవ్వడమే కాకుండా, అందులోని కొవ్వు ఆమ్లాలు జుట్టు రాలడాన్ని తగ్గించి ఎదుగుదలకు తోడ్పడతాయి. ఇక చర్మం విషయానికొస్తే, మామిడి గింజల పొడిని టమాటా రసంతో కలిపి స్క్రబ్ లాగా ఉపయోగిస్తే మొటిమలు తగ్గి, చనిపోయిన చర్మ కణాలు తొలగిపోతాయి. దీనివల్ల చర్మం కాంతివంతంగా మారుతుంది. దీని నుండి తీసిన నూనె చర్మాన్ని జిడ్డుగా మార్చకుండానే తేమగా ఉంచుతుంది.

కొలెస్ట్రాల్, బరువు నియంత్రణ అధిక కొలెస్ట్రాల్ రక్తపోటు సమస్యలతో బాధపడేవారికి మామిడి గింజలు ఒక సహజ పరిష్కారం. మామిడి గింజల పొడి రక్త ప్రసరణను మెరుగుపరిచి, చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. అలాగే, అధిక బరువు తగ్గాలనుకునే వారికి కూడా ఇది మేలు చేస్తుంది. మామిడి గింజలు శరీర జీవక్రియ రేటును పెంచుతాయి, తద్వారా శరీరంలో పేరుకుపోయిన కొవ్వు వేగంగా కరిగి బరువు తగ్గడం సులభతరమవుతుంది.

దంత సమస్యలు.. మామిడి గింజల పొడికి దంతాలను బలపరిచే శక్తి ఉంది. పళ్లపై పేరుకుపోయిన పాచిని తొలగించడానికి దంతాల నొప్పుల నుండి ఉపశమనం పొందడానికి ఈ పొడితో బ్రష్ చేయడం చాలా మంచిది. అంతేకాకుండా, విరేచనాలతో బాధపడేవారికి మామిడి గింజల పొడి అద్భుతమైన మందుగా పనిచేస్తుంది. పెదవులు పొడిబారడం లేదా పగలడం వంటి సమస్యలకు మామిడి గింజల వెన్నను లిప్ బామ్ లాగా వాడుకోవచ్చు. ఇన్ని ప్రయోజనాలు ఉన్న మామిడి గింజను ఇకపై చెత్తలో పారేయకుండా, ఎండబెట్టి పొడి చేసుకుని ఆరోగ్యానికి ఉపయోగించుకోండి.

గమనిక: ఈ సమాచారం కేవలం మీ అవగాహన కోసం సాధారణ నివేదికల ఆధారంగా అందించబడింది. సంస్థ దీనికి బాధ్యత వహించదు. ఏదైనా ఆరోగ్య సమస్యలకు వాడే ముందు ఖచ్చితంగా ఆయుర్వేద నిపుణులను లేదా వైద్యులను సంప్రదించడం శ్రేయస్కరం. ఏదైనా ఇంటి చిట్కాలు పాటించే ముందు వైద్య సలహా తప్పనిసరి.

## వారి వల్లే వరుసగా 4 ఓటములు.. ముంబై టీంకు ఆ ఇద్దరు వద్దు.

సీజన్ ఆరంభంలో విజయం సాధించిన ముంబై, ఆ తర్వాత వరుసగా నాలుగు మ్యాచ్‌ల్లో ఓడిపోయి ప్లేఆఫ్ అవకాశాలను సంక్లిష్టంగా మార్చుకుంది. పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 195 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించినప్పటికీ, బౌలర్ల వైఫల్యంతో పంజాబ్ ఆ లక్ష్యాన్ని కేవలం 16.3 ఓవర్లలోనే ఛేదించింది. ఈ ఓటమి తర్వాత కెప్టెన్ హార్దిక్ పాండ్యా మాట్లాడుతూ, జట్టులో కొన్ని కఠినమైన ప్రశ్నలకు సమాధానాలు వెతకాల్సిన సమయం వచ్చిందని, అవసరమైతే కఠిన నిర్ణయాలు తీసుకుంటామని హెచ్చరించాడు.ఆటగాళ్ల బాధ్యతారాహిత్యంపై ఆగ్రహం..


జట్టు ప్రదర్శనపై హార్దిక్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ.. “మేం కొన్ని కఠినమైన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. పరిస్థితులు అవే సర్దుకుంటాయని ఆశించడమా లేదా మార్పులు చేయడమా అనేది తేల్చుకోవాలి. ఇది వ్యక్తిగత సమస్యనా, జట్టు సమస్యనా లేక ప్రణాళికా లోపమా అనేది సమీక్షించుకుంటాం” అని పేర్కొన్నాడు. ఆటగాళ్లు తమ బాధ్యతను సక్రమంగా నిర్వహించకపోతే జట్టులో చోటు కోల్పోక తప్పదని ఆయన మాటల ద్వారా స్పష్టమవుతోంది.

బుమ్రా, సూర్యకుమార్ యాదవ్ అవుట్?

ప్రస్తుతం ముంబై జట్టులో కీలక ఆటగాళ్ల ఫామ్ ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా స్టార్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా ఈ సీజన్‌లో ఆడిన ఐదు మ్యాచ్‌లలో ఇప్పటివరకు ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు. మరోవైపు స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్ కూడా వరుసగా విఫలమవుతున్నాడు. హార్దిక్ పాండ్యా చేసిన ‘కఠిన నిర్ణయాలు’ అనే వ్యాఖ్యలు వీరిద్దరినీ ఉద్దేశించినవేనా అని అభిమానులు అనుమానిస్తున్నారు. తదుపరి మ్యాచ్‌లో ఈ స్టార్ ఆటగాళ్లకు విశ్రాంతినిచ్చి కొత్త రక్తాన్ని జట్టులోకి తీసుకునే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది.ప్లేఆఫ్ చేరడం గగనమేనా!

ప్రస్తుతం పాయింట్ల పట్టికలో తొమ్మిదో స్థానానికి పడిపోయిన ముంబై, ఇకపై జరిగే ప్రతి మ్యాచ్‌లోనూ గెలవాల్సిన పరిస్థితి ఏర్పడింది. బౌలింగ్ విభాగం పూర్తిగా తేలిపోవడం జట్టుకు పెద్ద మైనస్‌గా మారింది. వరుస ఓటములతో కుంగిపోయిన






జట్టులో ఆత్మవిశ్వాసం నింపడం హార్దిక్‌కు పెద్ద సవాలుగా మారింది. ఏప్రిల్ 19న జరిగే తదుపరి పోరులో ముంబై ఏ విధమైన మార్పులతో బరిలోకి దిగుతుందో చూడాలి. ఒకవేళ అక్కడ కూడా ఓడిపోతే ముంబై ప్లేఆఫ్ రేసు నుంచి దాదాపు నిష్క్రమించినట్టే అవుతుంది.

Published & Owned by katikala Vara Prasad, Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.AP-522006.published at D.no465 Le out no2,Dodleru Road.Ysr Jagananna colony,Krosuru,Guntur AP-522410, Chief Editor Katikala Vara Prasad Reg No's: RNI APTEL/2015/62250, APTEL/25/A2478 & APTEL/25/A2844,APTEL/25/A2843, Ph:9849707349 .
email:kvp6858@gmail.com, website :www.crimecounter.In